మా కలం - సామాన్యుడి బలం

# స్వర్ణసాగరం

జాతీయ తెలుగు దినపత్రిక

www.swarnasagaram.in



Dr. DAMA VIJAYKUMAR B.A., LLB
EDITOR
SWARNA SAGARAM TELUGU DAILY

AP State General Secretary
MALAMAHANADU

AP State Joint Secretary
National Consumer Right Commission

Founder & Chairman
Swarna Sagaram Foundation

9440352036
9666038944
vkdvijay09@gmail.com

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 149 | పేజీలు : 8 | ఎడిటర్ : డా.దామా విజయ్‌కుమార్ | శుక్రవారం 23 మే 2025 | వెల : 2-00



# పసుపు దండు ప్రక్షాళన

## తెలుగుదేశం పార్టీలో భారీగా ప్రక్షాళన

- మహానాడు సందర్భంగా నారా లోకేశ్ కు కీలక పదవి ఇవ్వనున్న నేపథ్యంలో పార్టీ కార్యవర్గాన్ని సమూలంగా మార్చనున్నారు.
- గతంలో ఉన్న వారిని కొందరిని కొనసాగించడంతో పాటు కొత్త వారిని పార్టీ కార్యవర్గంలోకి తీసుకోనున్నట్లు సమాచారం.
- పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నారా లోకేశ్ పదవీ బాధ్యతలను చేపట్టనున్న సమయంలో ఆయన అనుకూలమైన టీంను చంద్రబాబు సెట్ చేస్తున్నట్లు ప్రచారం

స్వర్ణసాగరం కడప

తెలుగుదేశం పార్టీలో భారీగా ప్రక్షాళన మొదల కానుంది. మహానాడు సందర్భంగా నారా లోకేశ్ కు కీలక పదవి ఇవ్వనున్న నేపథ్యంలో పార్టీ కార్యవర్గాన్ని సమూలంగా మార్చనున్నారు. గతంలో ఉన్న వారిని కొందరిని కొనసాగించడంతో పాటు కొత్త వారిని పార్టీ కార్యవర్గంలోకి తీసుకోనున్నట్లు సమాచారం. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నారా లోకేశ్ పదవీ బాధ్యతలను చేపట్టనున్న సమయంలో ఆయన అనుకూలమైన టీంను చంద్రబాబు సెట్ చేస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. తొలి నుంచి పార్టీలో ఉన్నవారితో పాటుగా సీనియర్ నేతలను కూడా పార్టీ బలోపేతానికి సలహాలు, సూచనలు ఇచ్చేందుకు మాత్రమే పరిమితం చేయనున్నారని తెలిసింది. పాదయాత్ర సందర్భంగా ... నారా లోకేశ్ 2024 కు ముందు రాష్ట్ర వ్యాప్తంగా యువగళం పాదయాత్ర నిర్వహించారు. పాదయాత్ర సక్సెస్ కావడానికి యువనేతలే కీలకంగా అన్ని ఏర్పాట్లు చేశారు. జనసమీకరణ దగ్గర నుంచి పాదయాత్ర తమ నియోజకవర్గంలోకి వచ్చినప్పుడు సభలు, సమావేశాలు, రోడ్ షోలకు సంబంధించిన ఏర్పాట్లను కూడా కొందరు యువనేతలు మాత్రమే పర్యవేక్షించారు. లోకేశ్ టీంతో టచ్ లో ఉండి తమ నియోజకవర్గంలో పాదయాత్రతో పాటు సభలు, సమావేశాలు, వివిధ వర్గాలతో చర్చలు వంటివి సక్సెస్ చేయడంలో - మిగతా3లో



## మావోయిస్టు కొత్త దళపతి ఎవరు?

- ప్రస్తుత దళం చుక్కానీ వంటి నాయకుడిని కోల్పోవడంతో.. ఆ స్థానం తీసుకోవడం కొత్తవారికి సవాళ్లతో కూడుకొన్న పనే
- ఈ క్రమంలో రెండు పేర్లపై ఇంటెలిజెన్స్ వర్గాలు దృష్టిపెట్టాయి
- వీటిలో తిప్పిరి తిరుపతి అలియాస్ దేవుజీ, మల్లోజుల వేణుగోపాల రావు అలియాస్ సోను పేర్లు తెరపైకి వచ్చాయి.

# అన్ని రంగాల్లో విఫలమైన చంద్రబాబు

చంద్రబాబు సర్కార్' అరాచకాల చిట్టా విప్పిన వైఎస్ జగన్

"రాష్ట్రంలో చంద్రబాబు సారథ్యంలో కూటమి ప్రభుత్వం వచ్చాక జరిగిన హత్యలు 390.

ప్రశ్నించే గొంతులు నొక్కుతూ, యథేచ్ఛగా రెడ్‌బుక్ రాజ్యాంగం అమలు



స్వర్ణసాగరం తాడేపల్లి

ఏడాది పాలనలో అన్ని రంగాల్లో విఫలమైన చంద్రబాబు ప్రభుత్వం ఎప్పటికప్పుడు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ, ప్రశ్నించే గొంతులు నొక్కుతూ, యథేచ్ఛగా రెడ్‌బుక్ రాజ్యాంగం అమలు చేస్తోందని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మండిపడ్డారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆయన.. కూటమి ప్రభుత్వ అనైతిక పర్వాన్ని నిలదీశారు. "రాష్ట్రంలో చంద్రబాబు సారథ్యంలో కూటమి ప్రభుత్వం వచ్చాక జరిగిన హత్యలు 390. హత్యలు, హత్యాయత్నాలు, దాడులకు గురైన వైఎస్సార్‌సీపీ, నాయకులు, కార్యకర్తలు 766 మంది. వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు 2,466. జైలుకు వెళ్లిన వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు 500 మంది. అక్రమ కేసులు నమోదైన సోషల్ మీడియా యాక్టివిస్టులు 440 మంది. ..కేసులు నమోదై జైలుకు వెళ్లిన సోషల్ మీడియా యాక్టివిస్టులు 79 మంది. - మిగతా3లో



## ఉగ్రవాదం అంతానికే ఆపరేషన్ సిందూర్

- పాకిస్తాన్‌కు ప్రధాని మోదీ వార్నింగ్
- ఉగ్రదాడులకు పాల్పడుతున్న పాకిస్తాన్ భారీ మూల్యాన్ని చెల్లించాల్సి ఉంటుంది
- ఆ దేశ సైన్యం, ఆర్థిక వ్యవస్థ భరించాల్సి వస్తుంది
- పాక్ ఉగ్రవాదం ఎగుమతిని కొనసాగిస్తే, ఆ దేశం ఒక్క రూపాయి కోసం కూడా తడబడే పరిస్థితి వస్తుంది



## అణచివేతకు గురైన చోటే పోరాడాలి

- విద్యార్థులు అన్నింటా ప్రాతినిధ్యం, సమానత్వం, విద్యాపరమైన న్యాయం వంటి పలు అంశాలపై దృష్టి సారించాలని
- జాతీయ విద్యా విధానం కింద నైపుణ్యాభివృద్ధి కోర్సుల్లో కూడా అసమానతలు ఉన్నాయి
- విద్యాపరంగా తమకు సరైన వసతులు కల్పించడం లేదు
- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ

# కొత్త రేషన్‌కార్డుకు మ్యారేజ్ సర్టిఫికెట్ అవసరం లేదు

మంత్రి నాదెండ్ల మనోహర్

దరఖాస్తు స్వీకరించిన 21 రోజుల్లో దాన్ని పరిష్కరిస్తాం

రేషన్‌కార్డుకు ఎవరు దరఖాస్తు చేసినా స్వీకరించాలి

ఏమైనా సందేహాలుంటే క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్ణయం తీసుకోవాలి



స్వర్ణసాగరం విజయవాడ

రేషన్‌కార్డు కోసం కొత్తగా దరఖాస్తు చేసుకున్నవారు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఏపీ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. దరఖాస్తు స్వీకరించిన 21 రోజుల్లో దాన్ని పరిష్కరిస్తామని తెలిపారు. విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడారు. కొత్త రేషన్‌కార్డుకు మ్యారేజ్ సర్టిఫికెట్ అవసరమంటూ జరుగుతున్న ప్రచారంపై ఆయన స్పందించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మ్యారేజ్ సర్టిఫికెట్, పెళ్లికార్డు, పెళ్లి ఫొటో అవసరం లేదని స్పష్టం చేశారు. ఈ విషయంలో క్షేత్రస్థాయి సిబ్బంది ఎలాంటి పొరపాట్లు చేయొద్దని చెప్పారు. రేషన్‌కార్డుకు ఎవరు దరఖాస్తు చేసినా స్వీకరించాలన్నారు. ఏమైనా సందేహాలుంటే క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని మంత్రి మనోహర్ సూచించారు. - మిగతా3లో

స్వర్ణసాగరం
RNI No : APTEL/2020/1906
జాతీయ తెలుగు దినపత్రిక




# డిమాండ్‌కు తగ్గట్టు సాగు

- ఏ పంటలు వేయాలో ముందే చెప్పాలి
- ప్రణాళికలపై వ్యవసాయ శాఖ దృష్టిపెట్టాలి
- కోకో పంట నిల్వల కొనుగోలుకు చర్యలు
- హెచ్‌డీ బర్లీ పొగాకుకు క్రాప్ హాలిడే
- కేంద్ర మంత్రుల దృష్టికి రైతు సమస్యలు
- కేబినెట్ సబ్ కమిటీతో సీఎం సమీక్ష

స్వర్ణసాగరం అమరావతి

జాతీయ, అంతర్జాతీయ మార్కెట్ల డిమాండ్‌కు తగ్గట్టు రాష్ట్రంలో పంటల సాగు జరగాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఇందుకు అనుగుణంగా పంటల వారీగా సాగు ప్రణాళికలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. రైతులు ఎదుర్కొంటున్న స్వల్ప, దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం కేబినెట్ సబ్ కమిటీ కూడా దృష్టి పెట్టాలని సూచించారు. గురువారం ఉండవల్లిలోని క్యాంప్ కార్యాలయం నుంచి మంత్రులు, అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా పొగాకు, కోకో, మామిడి, ధాన్యం ధరలు, రైతు సమస్యలపై సీఎం సమీక్ష చేశారు. సీఎం మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఏ పంట, ఎంత విస్తీర్ణంలో సాగు చేయాలో రైతులకు ముందే చెప్పడం వల్ల డిమాండ్-సప్లై మధ్య సమతూకం ఉంటుందన్నారు. డిమాండ్ ఉన్న పంటల్ని మాత్రమే సాగు చేస్తే రైతులు నష్టపోకుండా ఉంటారని, పంట ప్రణాళిక అనేది పూర్తిగా శాస్త్రీయంగా జరగాలని అన్నారు. దిగుబడులను ఎప్పటికప్పుడు ఆర్టీజీఎస్, వ్యవసాయ శాఖ అధికారులు పరిశీలించాలని సూచించారు. రైతుల దగ్గర ఉన్న కోకో పంట నిల్వలను కిలో రూ.500కు కంపెనీలు కొనుగోలు చేసేలా చూడాలని ఆదేశించారు. అవసరమైతే ప్రభుత్వమే నేరుగా కొనుగోళ్లు జరుపుతుందన్నారు. రైతుల దగ్గరున్న 20వేల మిలియన్ కిలోల హెచ్‌డీ బర్లీ పొగాకు నిల్వలను కొనుగోళ్లు జరిగేలా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 1,200 నుంచి 1,500 టన్నుల కోకో పంట నిల్వలు ఉండగా, 600 టన్నులు మాత్రమే రైతుల దగ్గర ఉన్నాయని, వాటిని మాత్రమే కొనుగోలు చేయాల్సి ఉందని అధికారులు వివరించారు. డిమాండ్ లేనందున రైతులు నష్టపోకుండా ఈ ఏడాది హెచ్‌డీ బర్లీ పొగాకు రకానికి క్రాప్ హాలిడే ప్రకటిస్తున్నట్లు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. రైతుల దగ్గర హెచ్‌డీ బర్లీ పొగాకు ఎంత నిల్వ ఉందో యాప్ ద్వారా కచ్చితమైన వివరాలు సేకరించాలని సీఎం సూచించారు. పొగాకు బోర్డులో సెల్ ఏర్పాటు చేసి, రోజువారీ కొనుగోళ్ల వివరాలు నమోదు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. హెచ్‌డీ బర్లీ, వైట్ బర్లీ రకాలను పొగాకు బోర్డులో చేర్చాల్సిందిగా కేంద్ర వాణిజ్య శాఖ మంత్రికి లేఖ రాశామని, ఈ వారం తన ఢిల్లీ పర్యటనలో కేంద్ర మంత్రులతో రైతాంగ సమస్యలపై చర్చిస్తానని సీఎం చంద్రబాబు వెల్లడించారు.



**ప్రాసెసింగ్ యూనిట్లకు ప్రోత్సాహం**

మ్యాంగో పల్ప్‌కు సంబంధించి ఆర్డర్లు రాకపోవడంతో మామిడి రైతులు ఆందోళన చెందకుండా తక్షణమే పల్ప్ ప్రాసెసింగ్ కంపెనీలు కొనుగోళ్లు జరిపేలా చూడాలని సీఎం అధికారులను ఆదేశించారు. అయితే పాత నిల్వలు కంపెనీల దగ్గర మిగిలిపోవడంతో కొత్తగా కొనుగోళ్లు చేయడానికి ఆస్కారం లేకుండా పోయిందని, అలాగే పల్ప్ ప్రాసెసింగ్ కంపెనీలకు బ్యాంకులు రుణాలు ఇవ్వకపోవడం కూడా ఇందుకు కారణమైందని అధికారులు వివరించారు. ఈ సమస్య పరిష్కారానికి పల్ప్ ప్రాసెసింగ్ కంపెనీలకు బ్యాంకులు రుణాలిచ్చేలా అధికారులు చూడాలని సీఎం అన్నారు. ప్యూర్ జ్యూస్‌లపై సైతం కేంద్ర ప్రభుత్వం 40 శాతం జీఎస్టీ విధించడంతో మామిడి కొనుగోళ్లు మందగించాయని అధికారులు వివరించారు. ప్యూర్ జ్యూస్‌లపై జీఎస్టీ తగ్గించేలా కేంద్రంతో సంప్రదింపులు జరపాలని సీఎం నిర్ణయించారు. మ్యాంగో జ్యూస్ వినియోగం పెంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మధ్యాహ్న భోజన పథకంలో విద్యార్థులకు మ్యాంగో జ్యూస్ ఇవ్వడంతో పాటు తిరుమల వెళ్లే భక్తులకు టీటీడీ మ్యాంగో జ్యూస్ అందించే అంశాన్ని పరిశీలించాలని సీఎం సూచించారు. వరి, టమాటా రైతుల సమస్యలపైనా చర్చించారు. రాష్ట్రంలో టమాటా ప్రాసెసింగ్ యూనిట్లు పెరిగేలా ప్రోత్సహించి, రైతులకు ఆశించిన ధర వచ్చేలా చూడాలని అధికారులను ఆదేశించారు. మరోవైపు ధాన్యం సేకరణలో ఎలాంటి సమస్యా లేదని, ఏ ప్రాంతాల్లో అయితే తడిసిన ధాన్యం ఉందో పరిశీలించి, దానిని కూడా కొనుగోలు చేస్తున్నామని అధికారులు చెప్పారు. సమీక్షలో మంత్రులు అచ్చెన్నాయుడు, మనోహర్, రవికుమార్, రామానాయుడు, కేశవ్ తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టు కొత్త దళపతి ఎవరు?

**ఇంటర్నెట్‌డెస్క్:** మావోయిస్టు కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు మరణంతో ఇప్పుడా స్థానంలోకి ఎవరు రానున్నారనే అంశంపై ఇంటెలిజెన్స్ వర్గాలు దృష్టిపెట్టాయి. ప్రస్తుత దళం చుక్కానీ వంటి నాయకుడిని కోల్పోవడంతో.. ఆ స్థానం తీసుకోవడం కొత్తవారికి సవాళ్లతో కూడుకొన్న పనే. ఈ క్రమంలో రెండు పేర్లపై ఇంటెలిజెన్స్ వర్గాలు దృష్టిపెట్టాయి. వీటిలో తిప్పిరి తిరుపతి అలియాస్ దేవుజీ, మల్లోజుల వేణుగోపాల రావు అలియాస్ సోను పేర్లు తెరపైకి వచ్చాయి. ప్రస్తుతం తిరుపతి మావోయిస్టు సెంట్రల్ మిలిటరీ కమిషన్‌కు అధిపతిగా ఉన్నారు. ఇది పార్టీ సాయుధ విభాగం. ఇక వేణుగోపాలరావు పార్టీ సైద్ధాంతిక విభాగానికి చీఫ్‌గా పనిచేస్తున్నట్లు భావిస్తున్నారు. వీరిలో తిరుపతి దళిత వర్గానికి చెందిన వ్యక్తి కాగా.. వేణుగోపాలరావు అగ్రకులానికి చెందినవారు. ఈ నేపథ్యంలో తిరుపతి పగ్గాలు చేపడితే.. దళితులతోపాటు.. ఆదివాసీల్లో పార్టీని బలంగా తీసుకెళ్లేందుకు వారికి అవకాశం లభిస్తుందని ఇంటెలిజెన్స్ వర్గాలు అంచనావేస్తున్నాయి. పార్టీకి గతంలో నాయకత్వం వహించిన మల్లోజుల కోటేశ్వరరావు, నంబాల కేశవరావుతో పోలిస్తే.. వీరిద్దరూ రెండో శ్రేణి నాయకులు. పాత తరం నాయకుల్లో చాలా మంది ఇప్పటికే చనిపోయారు. ప్రస్తుతం తిరుపతికి 62 ఏళ్లు కాగా.. వేణుగోపాలరావుకు 70 సంవత్సరాల వయస్సు. వీరిద్దరూ తెలంగాణ రాష్ట్రానికి చెందిన వారే. తిరుపతిది జగిత్యాల కాగా.. వేణుది పెద్దపల్లి. ఇకఈ నేపథ్యంలో మావోయిస్టులు సాయుధ విభాగం నాయకుడి వైపు మొగ్గుతారా.. లేదా సైద్ధాంతిక విభాగం నాయకత్వాన్ని ఆమోదిస్తారా అన్నది కీలకమని ఇంటెలిజెన్స్ వర్గాలు భావిస్తున్నాయి. వీరిలో వేణుగోపాల్‌కు పార్టీలో సీనియర్ల మద్దతు ఉన్నట్లు భావిస్తున్నారు. ఎందుకంటే.. ఆయన పూర్వపు నాయకుడు మల్లోజుల కోటేశ్వరరావు సోదరుడు. ఇప్పటికీ పార్టీలో ఆయన్ను అతిపెద్ద నాయకుడిగా భావిస్తుంటారు. ఆ స్థానాన్ని వేణుగోపాల్ మాత్రమే భర్తీ చేయగలడని అంచనాలున్నాయి. ఇప్పటికే పార్టీలో ఉన్న పాతతరం నాయకులు ప్రభుత్వంతో చర్చల కోసం ఆయుధాలు వదిలి లొంగిపోవడానికి సిద్ధంగా లేరని అధికారులు చెబుతున్నారు. అబూజ్‌మడ్ అడువుల్లో బుధవారం జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు దళపతి నంబాల కేశవరావ్ అలియాస్ బస్వరాజ్ (70) మరణించారు. ఆయనతో పాటు మావోయిస్టు పత్రిక 'అవామ్-ఇ-జంగ్' ఎడిటోరియల్ బోర్డు సభ్యుడు సజ్జ వెంకటనాగేశ్వరరావు ఎలియాస్ నవీన్ (61), మావోయిస్టు కంపెనీ కాయ్7 కమాండర్ టిప్పు కూడా ఉన్నారు.



# ఉగ్రవాదం అంతానికే ఆపరేషన్ సిందూర్

**బికనీర్:** జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఏప్రిల్ 22న జరిగిన ఉగ్రదాడికి ప్రతిగా భారత్ ఆపరేషన్ సిందూర్ పేరుతో 22 నిమిషాల్లోనే ప్రతీకారం తీర్చుకుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ప్రతీ ఉగ్రవాద దాడికి పాకిస్తాన్ భారీ మూల్యం చెల్లించాల్సి ఉంటుందని ప్రధాన మోదీ హెచ్చరించారు. రాజస్థాన్‌లోని బికనీర్‌లో అమృత్ భారత్ స్టేషన్లను ప్రారంభించిన అనంతరం పలానాలో జరిగిన ప్రజా ర్యాలీలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ ఉగ్రదాడులకు పాల్పడుతున్న పాకిస్తాన్ భారీ మూల్యాన్ని చెల్లించాల్సి ఉంటుందని, అది ఆ దేశ సైన్యం, ఆర్థిక వ్యవస్థ భరించాల్సి వస్తుందన్నారు. పాక్ ఉగ్రవాదం ఎగుమతిని కొనసాగిస్తే, ఆ దేశం ఒక్క రూపాయి కోసం కూడా తడబడే పరిస్థితి వస్తుందని ప్రధాని మోదీ హెచ్చరించారు. భారతీయుల రక్తంతో ఆడితే పాకిస్తాన్ దానికి భారీ మొత్తంలో నష్టం చవిచూడాల్సి వస్తుందన్నారు. ఉగ్రవాదం అంతానికే ఆపరేషన్ సిందూర్ చేపట్టామని, ఇకపై ఉగ్ర దాడి జరిగినట్లయితే, తక్షణమే దానికి కఠిన ప్రతిస్పందన ఉంటుందని ప్రధాని మోదీ హెచ్చరించారు.. ఇందుకు సమయాన్ని, విధానాన్ని, నిబంధనలను భారత సైన్యం స్వయంగా నిర్ణయిస్తుందన్నారు. అణ్వాయుధాల బెదిరింపులతో భారతదేశం వెనక్కి తగ్గబోదని, ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే వ్యక్తులను, ప్రభుత్వాన్నీ వేరు చేయలేమని ప్రధాని స్పష్టం చేశారు. పాకిస్తాన్‌లో 'స్టేట్', 'నాన్-స్టేట్ యాక్టర్స్' (గూండాలు) కలిసి ఆడే ఆటలు ఇక కొనసాగవన్నారు. 22వ తేదీన జరిగిన పాక్ దాడికి ప్రతిగా 22 నిమిషాల్లో తొమ్మిది ఉగ్రవాద స్థావరాలు ధ్వంసం చేశామని ప్రధాని పేర్కొన్నారు.



**పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకున్నాం : ప్రధాని మోదీ**

భారత్ ప్రతీకార దాడి చేస్తే ఫలితం ఎంత ఘోరంగా ఉంటుందో ప్రపంచానికి స్పష్టంగా చూపించామని, ప్రతి భారతీయుడు ఉగ్రవాదాన్ని నేలమట్టం చేయాలనే సంకల్పంతో ఉన్నారదన్నారు. భారత సైన్యం ప్రజల ఆశీర్వాదంతో ఆ సంకల్పాన్ని నెరవేర్చిందన్నారు. భారత ప్రభుత్వం మూడు దళాలకూ పూర్తి స్వేచ్ఛను ఇచ్చింది. పాకిస్తాన్‌ను మోకాళ్లపై సాగిలపడేలా చేయడానికి భారత సైన్యం చక్రవ్యూహం రచించిందని ప్రధాని మోదీ అన్నారు. 26 మంది ప్రాణాలను బలిగొన్న పహల్గామ్ ఉగ్రవాద దాడికి ప్రతిగా మే 7న భారత్ ప్రతీకార సైనిక చర్య ప్రారంభించింది. ప్రభుత్వ వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం ఈ ఆపరేషన్ సమయంలో జైష్-ఎ-మొహమ్మద్, లష్కరే-ఎ-తోయిబా, హిజ్బుల్ ముజాహిదీన్ తదితర ఉగ్రవాద గ్రూపులతో సంబంధమున్న దాదాపు 100 మంది ఉగ్రవాదులు హతమయ్యారు.

## వక్ఫ్ పిటిషన్లపై సుప్రీం కోర్టు తీర్పు రిజర్వ్




**ఢిల్లీ:** వక్ఫ్ చట్ట సవరణపై స్టే విధించాలన్న అంశంపై సుప్రీంకోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. గురువారం (మే22) ఈ పిటిషన్లపై బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మాసిహ్‌లతో కూడిన ధర్మాసనం ఈ కేసును విచారించింది. మూడు రోజుల పాటు జరిగిన ఈ వాదనలు ఆసక్తికరంగా సాగాయి. ఈ కేసులో కేంద్ర ప్రభుత్వం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాదులు కపిల్ సిబల్, రాజీవ్ ధావన్, అభిషేక్ మను సింఘ్వి వాదించారు. ఇరు పక్షాల వాదనలు విన్న సుప్రీంకోర్టు ధర్మాసనం వక్ఫ్ బిల్లు సవరణ చట్టాన్ని తాత్కాలికంగా నిలిపివేయాలన్న విజ్ఞప్తిపై ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం తన ఉత్తర్వులను రిజర్వ్ చేసింది.

## అణచివేతకు గురైన చోటే పోరాడాలి



**ఢిల్లీ:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఢిల్లీ యూనివర్సిటీని సందర్శించి విద్యార్థులతో ముఖాముఖీలో మాట్లాడారు. యూనివర్సిటీ నార్త్ క్యాంపస్‌లో పలువురు ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ విద్యార్థులతో విద్యాపరమైన సమస్యలపై ఆయన చర్చించారు. విద్యార్థులు అన్నింటా ప్రాతినిధ్యం, సమానత్వం, విద్యాపరమైన న్యాయం వంటి పలు అంశాలపై దృష్టి సారించాలని ఈ సందర్భంగా లోక్‌సభలో ప్రతిపక్షనేత సూచించారు. ఢిల్లీ యూనివర్సిటీ స్టూడెంట్స్ యూనియన్ అధ్యక్షుడి కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో విద్యార్థులు హాజరై తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ప్రజాస్వామ్యంలో విద్యార్థుల భాగస్వామ్యం, సమ్మిళిత విద్యాసంస్థల ప్రాముఖ్యతపై ప్రత్యేకంగా చర్చించినట్లు తెలుస్తోంది. అధ్యాపక పదవుల్లో బడుగు వర్గాల ప్రాతినిధ్యం లేకపోవడంపై ఈ సందర్భంగా విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేశారు. ఉన్నత పదవుల నియామకాలల్లో కూడా తమ వర్గాలపై చిన్నచూపు ఉందని వారు కాంగ్రెస్ నేతకు తెలిపారు. జాతీయ విద్యా విధానం కింద నైపుణ్యాభివృద్ధి కోర్సుల్లో కూడా అసమానతలు ఉన్నాయన్నారు. విద్యాపరంగా తమకు సరైన వసతులు కల్పించడం లేదని, గైర్హాజరు స్థితిగతులపై మార్కింగ్ చేపట్టకుండా అన్యాయం చేస్తున్నారన్నారు. అనంతరం రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. "విద్యార్థులు డా. బీఆర్ అంబేద్కర్ సందేశాన్ని తప్పకుండా ఆచరించాలి.. విద్యార్థులు "చదవాలి, నిలదీయాలి, వ్యవస్థీకరించాలి". న్యాయమైన, సమగ్ర విద్యా పర్యావరణ వ్యవస్థను సృష్టించడంలో స్టూడెంట్స్ కీలక పాత్ర పోషించాలి. విద్యార్థుల పాత్ర తరగతి గదులకు బయట కూడా ఉండాలి. అణచివేతకు గురైన, ప్రాతినిధ్యం తక్కువైన చోట హక్కుల కోసం పోరాడాలి" అని కాంగ్రెస్ నేత వ్యాఖ్యానించారు. రన్యారావుకు 'వెడ్డింగ్ గిఫ్ట్' ఇచ్చారు: కర్ణాటక మంత్రిపై డీకే శివకుమార్ వ్యాఖ్యలు కాగా.. విద్యార్థులకు విలువైన సూచనలు, సలహాలు ఇచ్చినందుకు వర్సిటీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు రొణాక్ ఖాత్రీ రాహుల్ గాంధీకి కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రామాభివృద్ధిలో భాగస్వాములవ్వండి

**ప్రజలకు డిప్యూటీ సీఎం పవన్ పిలుపు..**
**రావివలస గ్రామస్థులతో 'మాటామంతీ'**
**వివిధ సమస్యల పరిష్కారానికి చర్యలు..**
**అభివృద్ధి పనులకు రూ.15 కోట్ల నిధులు**



స్వర్ణసాగరం టెక్కలి

'గ్రామాల అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం చాలా అవసరం. ఉన్నత స్థాయిలో ఉన్న స్థానికులు ఊరిని మర్చిపోకూడదు. గ్రామాభివృద్ధికి కృషి చేయాలి' అని డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన 'మన ఊరికోసం మాటామంతీ' కార్యక్రమంలో భాగంగా గురువారం శ్రీకాకుళం జిల్లా టెక్కలి మండలం రావివలస గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు, అధికారులతో ఆయన మాట్లాడారు. టెక్కలిలోని భవానీ థియేటర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మంగళగిరిలోని క్యాంప్ కార్యాలయం నుంచి ఆయన వర్చువల్‌గా పాల్గొన్నారు. ప్రజా సమస్యలు తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేశారు. రావివలసలో ఎండలమల్లికార్జున స్వామి ఆలయానికి టూరిజం, దేవదాయశాఖ ద్వారా అవసరమైన నిధులు మంజూరు చేద్దామన్నారు. గ్రామంలో గ్రంథాలయం, రోడ్లు, కాలువలు, క్రీడామైదానాలు తదితర మౌలిక సదుపాయాల ఏర్పాటుకు రూ.15 కోట్లు మంజూరు చేస్తున్నట్టు వెల్లడించారు. త్వరలో మల్లికార్జునస్వామి ఆలయాన్ని సందర్శిస్తానని తెలిపారు.

**ఆధ్యాత్మిక కేంద్రంగా రావివలస: మంత్రి అచ్చెన్న**

మంత్రి, టెక్కలి ఎమ్మెల్యే కింజరాపు అచ్చెన్నాయుడు కూడా వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'వైసీపీ పాలనలో గ్రామాల అభివృద్ధి కుంటుపడింది. స్థానిక సంస్థల నిధులు ఇతర రంగాలకు మళ్లించారు. స్థానిక సంస్థలకు రావాల్సిన నిధులు, అధికారాల కోసం ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చేస్తున్న కృషి అభినందనీయం. రావివలసను ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చేయాల్సి ఉంది. జలజీవన్ మిషన్ ద్వారా నియోజకవర్గంలో ప్రతి ఇంటికీ తాగునీరు అందిస్తాం. ప్రకృతి వ్యవసాయాన్ని రెట్టింపు చేస్తాం' అని తెలిపారు. మాజీ జడ్పీటీసీ ఎల్.ఎల్.నాయుడు మాట్లాడుతూ.. 'రావివలసలో ఎండల మల్లికార్జునస్వామి ఆలయానికి వెళ్లే మార్గాన్ని విస్తరించాలి. గ్రామంలో ఇంటర్నల్ డ్రైనేజ్ సదుపాయం కల్పించాలి. అవసరమైన ప్రాంతాల్లో సీసీ రోడ్లు నిర్మించాలి. శ్మశానవాటికకు రోడ్డు, సీత పుష్కరిణికి మెట్లు సదుపాయం కల్పించాలి' అని కోరారు. దీనిపై పవన్‌కల్యాణ్ స్పందిస్తూ.. 'సీసీ రోడ్లు, డ్రైన్లు నిర్మాణానికి రూ.5 కోట్లు మంజూరు చేద్దాం. డ్రైనేజ్ నిర్మాణాల్లో చాలాచోట్ల లోపాలున్నాయి. ఆ సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలి. శ్మశానవాటికకు సీసీ రోడ్లు ఏర్పాటు చేయాలి' అని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌ను ఆదేశించారు. ఈ మేరకు ఎండల మల్లన్న ఆలయానికి వెళ్లే రహదారి విస్తరణకు రూ.3 కోట్ల నిధులు మంజూరు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు.

## మాస్టర్ మైండ్ ను ఎలా పట్టుకున్నారంటే

# సిక్కోలు నుంచి జాతీయ స్థాయి వరకు



**శ్రీకాకుళం :** మావోయిస్టు అగ్రనేత నంబాల కేశవరావు చత్తీస్ గఢ్ లో జరిగిన ఎన్ కౌంటర్ లో మరణించారు. ఈ మేరకు కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఎక్స్ ఖాతాలో ధృవీకరించారు. దీంతో మావోయిస్టులకు భారీగా ఎదురు దెబ్బ తగిలిన్లయింది. గత కొన్ని నెలలుగా మావోయిస్టుల ఏరివేత కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రారంభించింది. భద్రతాదళాలతో పాటు స్థానిక పోలీసులు సంయుక్తంగా కలిసి నిర్వహించిన అనేక ఎన్ కౌంటర్లలో గత మూడు నెలల్లోనే మూడు వందల మంది వరకూ మావోయిస్టులు హతమయ్యారు. అగ్రనేతలు అందరూ వరసగా మృతి చెం దడంతో మావోయిస్టులు పరిస్థితి అగమ్యగోచరంగా తయార యింది. 2026 నాటికి మావోయిస్టులను సమూలంగా ఏరివేస్తామన్న కేంద్ర హోం మంత్రి అమిత్ షా వ్యాఖ్యలు నిజమవుతున్నాయి. అందులో భాగంగానే ఛత్తీస్ గఢ్ ప్రాంతంలో మకాం వేసిన మావోయిస్టులపై గత కొన్ని నెలలుగా భద్రతాదళాలు విరుచుకుపడుతున్నాయి. మావోయిస్టులకు అన్ని రకాలుగా సాయం చేస్తున్న గిరిజనులను మచ్చిక చేసుకుని వారి ఆనుపానులను పసిగట్టి ఆ ప్రాంతంలోకి వెళ్లి మరీ ఎన్ కౌంటర్ చేసేస్తున్నారు. డ్రోన్లు, హెలికాప్టర్ల ద్వారా కూడా మావోయిస్టులను ఏరివేస్తున్నారు. గత మూడు నెలల్లో మావోయిస్టులు ఇంత పెద్ద సంఖ్యలో చనిపోవడం అంటే పక్కా ప్లాన్ తో ప్రభుత్వం ముందుగానే సమాచారం అందుకుని అదను చూసి మాటు వేసి వారిపై దాడులకు దిగడంతో మావోయిస్టుల ఎటూ తప్పించుకోలేకపోతున్నారు. వేసవి కాలం కావడంతో నీటి సమస్య, వ్యాధుల సమస్యతో పట్టణ ప్రాంతాలకు, సమీపంలోని గిరిజన ప్రాంతాలకు వచ్చే అవకాశముందని భావించిన భద్రతాదళాలు సమస్త సమాచారాన్ని సేకరించి వారిని అంతం చేసేందుకు ప్రణాళిక రూపొందించారు. ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో భద్రతాదళాలు ఈ ఆపరేషన్ కొనసాగిస్తూ మావోయిస్టులను ఏరిపారేస్తున్నారు.మావోయిస్టుల్లో మాస్టర్ మైండ్ గా పేరున్న నంబాల కేశవరావు కూడా ఈ ఎన్ కౌంటర్ లో మరణించడంతో మావోయిస్టులు దాదాపు అంతమయిందన్న అభిప్రాయంలో ప్రభుత్వం ఉంది. నంబాల శంకరరావు స్కెచ్ వేస్తే ఇక తిరుగుండదు. అనేక కేసుల్లో ఆయన సూత్రధారి. పాత్రధారి. నంబాల కేశవరావుపై కోటిన్నర రివార్డు కూడా ఉందంటే ఏ స్థాయి నేత అని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. 2010 సంవత్సరంలో బస్తర్ లో 76 మంది సీఆర్పీఎఫ్ జవాన్ల మృతిలోనూ నంబాల కేశవరావుదే కీలకపాత్ర. మావోయిస్టు అగ్రనేత గణపతి రాజీనామాతో 2018 పార్టీకి సుప్రీం కమాండర్ గా బాధ్యతలు చేపట్టిన నంబాల కేశవరావు పార్టీలో అంచెలంచెలంచెలుగా ఎదిగారు. గెరిల్లా వ్యూహాలు రచించడం, ఐఈడీలు పేల్చడంలో నంబాల కేశవరావు దిట్ట. వరంగల్ ఆర్ఈసీలో ఇంజినీరింగ్ చేసిన నంబాల కేశవరావు ఎంటెక్ చేస్తున్న సమయంలో నక్సలిజానికి ఆకర్షితుయ్యాడు. 1983 నుంచి ఆయన అదృశ్య జీవితం గడుపుతున్నాడు.ఇరవై మంది మావోల మృతి అనేక కేసుల్లో... 1955లో శ్రీకాకుళం జిల్లా జియ్యన్నపేటలో కేశవరావు జన్మించారు. 1970ల నుంచే నక్సలైట్ ఉద్యమంలో చురుగ్గా ఉన్న కేశవరావు 1980లో ఒకసారి అరెస్ట్ అయిన నంబాల కేశవరావు 1987లో బస్తర్ అడవుల్లో కేశవరావు ఎల్టీటీఈ నుంచి శిక్షణ పొందారు. అంబుష్ టాక్టిక్స్, జిలెటిన్ హ్యాండ్లింగ్‌లో కేశవరావుకు శిక్షణ ఇచ్చారు. 1992లో పీపుల్స్ వార్ సెంట్రల్ కమిటీ సభ్యుడిగా ఎన్నికైన కేశవరావు 2018లో మావోయిస్టు ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి ఎన్‌కౌంటర్ కావడం ఇదే తొలిసారి. ప్రస్తుతం మావోయిస్టు పార్టీ జనరల్ సెక్రటరీగా ఉన్నారు. వైసీపీ ఎమ్మెల్యేగా ఉన్న కిడారి సర్వేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే సోమును హతమార్చిన కేసులో కూడా నంబాల కేశవరావు స్కెచ్ వేశాడంటారు. చంద్రబాబు పై అలిపిరి లో దాడి కేసులోనూ ఆయన హస్తం ఉంది. నంబాల కేశవరావు మృతితో మావోయిస్టు ఉద్యమానికి భారీగా ఎదురుదెబ్బ తగిలింది.

మోడీ ప్రశంస

ఛత్తీస్ గఢ్ ఎన్ కౌంటర్ పై ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. మావోయిస్టులపై అతిపెద్ద విజయంగా ఆయన అన్నారు. దేశంలో శాంతి భద్రతలను పరిరక్షించడంలో భాగంగా ఆపరేషన్ మావోయిస్టు కార్యక్రమం చేపట్టినట్లు ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. మావోయిజం మూలాలను చెరిపేస్తున్నామన్నప్రధాని మోదీ శాంతి భద్రతల కోసం మావోయిస్టులను అంతంచేస్తామని చెప్పారు. శాంతి భద్రతలను పరిరక్షించడంలో... కాగా ఛత్తీస్ గఢ్ ఎన్ కౌంటర్ లో ఈరోజు ఇరవై ఏడు మంది మావోయిస్టులు మరణించడంపై ఆయన స్పందించారు. భద్రతాదళాల విజయం చూసి గర్వంగా ఉందన్న మోదీ, మావోయిజాన్ని తుదముట్టించేందుకు కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. అడవుల్లో ఉంటూ అభివృద్ధికి అడ్డంపడుతూ గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధిని అడ్డుకుంటున్నారని మోదీ అన్నారు. మావోయిస్టుల అగ్రనేతలు కూడా మరణించడంతో మావోలకు ఇది ఎదురుదెబ్బగా మోదీ అభిప్రాయపడ్డారు. ఈమేరకు ఎక్స్ లో మోడీ పోస్టు చేశారు.

# పసుపు దండు ప్రక్షాళన...

-మొదటిపేజీ తరువాయి

యువ నేతలే కీలక భూమిక పోషించారు. లోకేశ్ తన పాదయాత్ర డెయిరీలో వారి పేర్లను కూడా నియోజకవర్గాల వారీగా నమోదు చేసుకున్నట్లు సమాచారం. ఇప్పటికే అందులో కొందరికి నామినేటెడ్ పోస్టులు దక్కగా, మరికొందరికి పార్టీలో కీలక పదవులు ఇవ్వాలని నిర్ణయించారు. ప్రస్తుతం ఉన్న పార్టీ కార్యవర్గాన్ని సమూలంగా మార్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. యువతతో పాటు సామాజికవర్గాలు, ప్రాంతాల వారీగా కూడా ఎంపిక చేసిన నేతలకు పదవులు ఇచ్చి కార్యవర్గాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిసింది. గత ఐదేళ్లు అధికారంలో లేనప్పుడు యాక్టివ్ గా ఉన్న వారికి సయితం ఈ సారి పార్టీలో కీలక పదవులు వరించనున్నాయని చెబుతున్నారు. లోకేశ్ టీం వచ్చే ఎన్నికలకు సిద్ధమయ్యేలా ఈ కూర్పును చేయాలని పార్టీ నాయకత్వం భావిస్తున్నట్లు తెలిసింది. పార్టీకి చెందిన అన్ని విభాగాలను కూడా ప్రక్షాళన చేయాలని నిర్ణయించారు. పార్టీ అనుబంధ విభాగాలైన విద్యార్థి, యువజన, మహిళ వంటి వాటికి కూడా కొత్త వారిని నియమించే అవకాశాలున్నట్లు తెలిసింది. ప్రస్తుతం నియమించే కార్యవర్గం ఎన్నికల వరకూ కొనసాగుతుందని, వారి నుంచి ఫీల్డ్ లెవెల్ ఫీడ్ బ్యాక్ తీసుకోవడం తో పాటు పార్టీ బలోపేతానికి అవసరమైన చర్యలను నారా లోకేశ్ చేపట్టనున్నారని అంటున్నారు. పార్టీ మొత్తాన్ని లోకేశ్ చేతుల్లో ఉంచి తాను పాలనపరమైన విషయాలను చూసుకోవాలని చంద్రబాబు భావిస్తున్నారు. అందుకు అనుగుణంగా కసరత్తులు చేస్తున్నారని తెలిసింది. సీనియర్లను తొలగించడంతో పాటు కొత్తముఖాలకు చోటు కల్పించి పార్టీ పటష్టతకు బాటలు వేయాలన్నది పార్టీ హైకమాండ్ ఆలోచనగా ఉంది.

# వైసీపీ నుంచి మరో ఎంపీ జంప్



**విజయవాడ :** వైసీపీకి కష్టాలు అన్నీ ఒక్క మారు చుట్టుముడుతున్నాయి. అవి చూస్తే సినిమా కష్టాలు కావు, పొలిటికల్ రీల్ కష్టాలు, తాము అధికారంలోకి వస్తే అందరికీ సినిమా చూపిస్తామని వైసీపీ అధినాయకత్వం అనుకోవచ్చు కానీ చేతిలో నాలుగేళ్ళ పాటు అధికారం ఉన్న టీడీపీ కూటమి ఈ చాన్స్ ఎందుకు వదులుకుంటుంది. తప్పకుండా వైసీపీకి సినిమా చూపించేస్తోంది. ఇదిలా ఉంటే ఈసారి మహానాడు జగన్ సొంత ఇలాకా కడపలో ఏర్పాటు చేస్తున్నారు మరి అక్కడ మహానాడు అంటే ఆ వ్యూహం ఆ లెక్కలూ వేరే లెవెల్ లో ఉండాలి కదా. పైగా వైసీపీ కూసాలు కదిలిపోవాలి కదా. అది ఎలా జరుగుతుంది అంటే పెద్ద ఎత్తున వైసీపీ నుంచి బిగ్ షాట్స్ ని టీడీపీలోకి తీసుకుని వచ్చినపుడే అంటున్నారు ఆ విధంగా భారీ స్కెచ్ గీసి మరీ వైసీపీని దెబ్బ కొట్టే పనిలో టీడీపీ అధినాయకత్వం ఉంది అని అంటున్నారు. దాంతో మహానాడులో ఎవరూ ఊహించని విధంగా పెద్ద నాయకులే సైకిలెక్కుతారు అని అంటున్నారు. ఆ విధంగా చేరే వారిలో రాజ్యసభకు చెందిన ఒక ఎంపీ కూడా ఉంటారని అంటున్నారు. మరి ఆయన ఎవరు అన్నదే ఇక్కడ చర్చగా ఉంది వైసీపీకి 2024లో అధికారం కోల్పోయేనాటికి 11 మంది ఎంపీలు రాజ్యసభలో ఉన్నారు. అందులో నలుగురు ఇప్పటికే పార్టీని వీడిపోయారు. ఇక మిగిలిన వారిలో వైవీ సుబ్బారెడ్డి, గొల్ల బాబూరావు, నిరజన్ రెడ్డి, మేడా రఘునాధరెడ్డి, ఆళ్ళ అయోధ్యా రామిరెడ్డి, పరిమళ్ నత్వనీ, పిల్లి సుభాష్ చంద్రబోస్ ఉన్నారు. ఇందులో పిల్లి సుభాష్ చంద్రబోస్, ఆళ్ళ అయోధ్య రామిరెడ్డి, పరిమళ్ నత్వానీ పదవీ కాలం వచ్చే ఏడాది జూన్ తో ముగుస్తోంది. సో వారు పార్టీ మారినా రాజ్యసభ ఎన్నికలు వచ్చినా ఆరు నెలల మించి కొత్త వారికి పదవి ఉండదు, సో వారి జోలికి ఎవరూ వెళ్ళరు, వారు కూడా ఈ సమయంలో రారు అని అంటున్నారు. అంటే మరో నలుగురు విషయంలోనే చర్చలు మళ్ళుతున్నాయి. ఆ నలుగురిలో వైవీ సుబ్బారెడ్డి జగన్ సొంత బాబాయ్,ఆయన్ని పక్కన పెడితే నిరంజన్ రెడ్డి జగన్ కి అత్యంత సన్నిహితుడు, సొంత లాయర్, ఇక ఆయనను కూడా కాదు అనుకుంటే ఇద్దరు పేర్ల మధ్యనే రాజకీయ చర్చ అంతా సాగుతోంది. ఆ ఇద్దరే గొల్ల బాబూరావు, మేడ మల్లికార్జున రెడ్డి. ఇందులో ఒకరు ఉత్తరాంధ్రా వాసి, విశాఖ జిల్లాకు చెందిన గొల్ల బాబూరావు, రెండవవారు కడప జిల్లాకు చెందిన మేడ రఘునాధరెడ్డి. 2030 ఏప్రిల్ 1 వరకూ ఉంది. అంటే కచ్చితంగా అయిదేళ్ళ పాటు పదవి ఉంది అన్న మాట. సో ఈ ఇద్దరి విషయంలోనే రాజకీయంగా అంతా చర్చిస్తున్నారు. గొల్ల బాబూరావు పేరు ఆ మధ్య వినిపించినా తనకు రాజకీయ జన్మ ఇచ్చిన వైఎస్సార్ కుటుంబాన్ని వీడేది లేదని చెప్పారు. మేడా మల్లికార్జున రెడ్డి కూడా గతంలోనే పార్టీని వీడను అని గట్టిగా చెప్పారు కానీ ఇది రాజకీయం కాబట్టి ఏమైనా జరగవచ్చు. అయితే వైసీపీ నుంచి బయటకు వస్తే తాము రాజీనామా చేసిన ఎంపీ సీటు తిరిగి తమకే ఇవ్వాలని ఒక కండిషన్ మీద మాత్రమే ఎవరు పదవి వదులుకున్నా చెబుతున్నారు అని అంటున్నారు. అంటే తాము పార్టీ మారుతాము కానీ ఎంపీ సీటు మళ్ళీ మాకే ఇవ్వాలని వారు కోరుతున్నారు.మరి ఆ షరతుని అటు టీడీపీ కానీ బీజేపీ కానీ అంగీకరిస్తే ఆయా పార్టీల తరఫున వీరు తిరిగి రాజ్యసభకు వెళ్ళే చాన్స్ ఉంది అంటున్నారు ఇప్పటికి అయితే టీడీపీ అధినాయకత్వం నుంచి ఒక హామీ తీసుకునే సదరు ఎంపీ వైసీపీని వీడడానికి సిద్ధంగా ఉన్నారని అంటున్నారు. సో మహానాడులో వైసీపీకి బిగ్ షాక్ ఇచ్చేలా రాజ్యసభ ఎంపీ ఒకరు సైకిలెక్కుతారని దీనిని సంబంధిచిన లాంచనాలు అన్నీ పూర్తి అయ్యాయని అంటున్నారు. సో ఎవరా ఎంపీ ఏమా కథ అంటే మహనాడు వరకూ ఆగాల్సిందే అంటున్నారు.

## కొత్త రేషన్‌కార్డుకు మ్యారేజ్ సర్టిఫికెట్ అవసరం లేదు

-మొదటిపేజీ తరువాయి

4.24 కోట్ల మందికి జూన్‌లో ఉచితంగా రేషన్‌కార్డులు జారీ చేస్తామన్నారు. దీనికి సంబంధించిన పూర్తి సమాచారం తమ వద్ద ఉందని.. అందులో ఎక్కడా లోపం లేదన్నారు. ప్రభుత్వం సామాన్యుడికి అందుబాటులో ఉంటూ సాంకేతికతను ఉపయోగించుకుని ముందుకెళ్తోందని చెప్పారు. క్యూఆర్ కోడ్‌తో స్మార్ట్ రైస్‌కార్డు ఇస్తామని తెలిపారు. దీనికోసం క్షేత్రస్థాయిలో వివిధ శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయన్నారు. వయసుతో సంబంధం లేకుండా కుటుంబసభ్యులు ఎవరైనా రేషన్‌కార్డులో యాడ్ చేసుకోవచ్చని తెలిపారు. తొలగింపునకు మాత్రం మరణించిన వారి పేర్లనే ప్రస్తుతానికి పరిగణనలోకి తీసుకుంటున్నట్లు మంత్రి వివరించారు. కార్డులో 'హెడ్ ఆఫ్ ది ఫ్యామిలీ' మార్చేందుకు అవకాశం కల్పిస్తున్నామన్నారు. నమోదైన తప్పుడు వివరాలను సరిచేసేందుకు జాయింట్ కలెక్టర్ వరకు వెళ్లకుండా తహసీల్దార్ స్థాయిలోనే పరిష్కరించేందుకు వెసులుబాటు కల్పించామని నాదెండ్ల మనోహర్ తెలిపారు.

## అన్ని రంగాల్లో విఫలమైన చంద్రబాబు

-మొదటిపేజీ తరువాయి

దాడులకు గురైన జర్నలిస్టులు 11 మంది. జర్నలిస్టులపై అక్రమ కేసులు 63. మహిళలపై లైంగిక దాడులు, అత్యాచారాలు 198. ప్రజాసంఘాల నాయకులపై అక్రమ కేసులు 73. జైలుకు వెళ్లిన ప్రజాసంఘాల నాయకులు 2. జైళ్లకు వెళ్లిన జర్నలిస్టులు 8 మంది" అని మీడియాకు వివరించారు.

"టీడీపీ పాలనలో వేధింపులకు గురైన అధికారులు 199 మంది. వారిలో ఏఎస్పీలు 27, డీఎస్పీలు 42, సీఐలు 119 మంది. ఐపీఎస్‌లు డీజే ర్యాంకు అధికారి. పీఎస్ఆర్ అంజనేయులు, డీజే ర్యాంక్ దళిత అధికారి సునీల్ కుమార్, అడిషనల్ డీజీ ర్యాంకు అధికారి సంజయ్ ఐపీఎస్, సీనియర్ ఆఫీసర్, ఐజీ ర్యాంక్ కాంతిలాల్ రాణా, ఐజీ ర్యాంక్ ఆఫీసర్ విశాల్ గున్నీ, ఐజీ ర్యాంకు అధికారి రఘురామిరెడ్డి, రవిశంకర్ రెడ్డి, నిశాంత్ రెడ్డి ఐపీఎస్ లు, ఐపీఎస్ అధికారి పి.జాషువా, వేధింపులకు గురయ్యారు. మరో రిటైర్డ్ అధికారి విజయ్‌పాల్‌ను అక్రమంగా అరెస్టు చేశారు. పార్టీ ట్విట్టర్ హ్యాండిల్, నా వ్యక్తిగత ట్విట్టర్ హ్యాండిల్‌లో కూడా ఈ సమాచారాన్ని అప్ లోడ్ చేస్తాం" అని వైఎస్ జగన్ తెలిపారు.

### వాకాడు సివిల్ సప్లైస్ గోదాము నిర్వహణపై

# కలెక్టర్ మండిపాటు



**స్వర్ణసాగరం వాకాడు**

స్థానిక సివిల్ సప్లైస్ గోదాము నిర్వహణ సరిగా లేదంటూ గోదాము ఇంచార్జి వెంకటేశ్వర రావుపై జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ మండిపడ్డారు. గురువారం ఆయన వాకాడు సివిల్ సప్లైస్ గోదామును తనిఖీ చేశారు. అధికారులతో బియ్యం బస్తాలు ఎక్కించి రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన రికార్డుల్లోని రాతలపై సందేహం వ్యక్తం చేశారు. గోదాములో విద్యుత్ సౌకర్యం లేకపోవడం, నిర్వహణ సక్రమంగా లేకపోవడం, ఇంచార్జ్ పై వచ్చిన పలు ఆరోపణలపై సబ్ కలెక్టర్‌తో కూడిన కమిటీతో విచారణ చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, వాకాడు తహసిల్దార్ రామయ్య, సిఎస్ డిటి మల్లికార్జున్‌రావు, ఎంపీడీవో శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు

# హస్తిన చేరిన చంద్రబాబు

### నేడు ఏడుగురు కేంద్ర మంత్రులతో భేటీలు
### రాష్ట్రాభివృద్ధికి సాయం కోరనున్న సీఎం
### రేపు నీతి ఆయోగ్ కౌన్సిల్ భేటీకి హాజరు



**న్యూఢిల్లీ**

ఆంధ్రప్రదేశ్‌లో కొనసాగుతున్న, ప్రతిపాదిత ప్రాజెక్టుల సత్వర అమలుకు కేంద్రప్రభుత్వం మద్దతు కోరేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం రాత్రి ఢిల్లీ చేరుకున్నారు. శుక్ర, శనివారాల్లో ఇక్కడే ఉంటారు. సీనియర్ కేంద్ర మంత్రులతో వ్యూహాత్మక సమావేశాలు నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం ఏడుగురు కేంద్ర మంత్రులతో భేటీ కానున్నారు. శుక్రవారం ఉదయం తొలుత కేంద్ర నూతన, పునరుత్పాదక ఇంధన వనరుల మంత్రి ప్రహ్లాద్ జోషీతో సమావేశమవుతారు. రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులకు సహకారంపై చర్చిస్తారు. అనంతరం రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌ను కలుస్తారు. వ్యూహాత్మక రక్షణ, ఏరోస్పేస్ కార్యక్రమాలపై చర్చిస్తారు. జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో భేటీలో పోలవరం ప్రాజెక్టు, రాష్ట్రంలో నీటి మౌలిక సదుపాయాల కల్పన, పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టుల ప్రతిపాదనలపై మాట్లాడతారు. పరిశోధన, ఆవిష్కరణ, పారిశ్రామిక విజ్ఞాన సహకారాలపై సైన్స్ అండ్ టెక్నాలజీ (స్వతంత్ర) మంత్రి జితేంద్ర సింగ్‌తో చర్చిస్తారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తోనూ సీఎం సమావేశమవుతారు. రాష్ట్ర ఆర్థిక రోడ్ మ్యాప్ కోసం మెరుగైన ఆర్థిక కేటాయింపులు, మద్దతు కోరతారు. సాయంత్రం 4 గంటలకు కేంద్ర హోం మంత్రి అమిత్ షా అధ్యక్షతన రాష్ట్రాల్లో కొత్త క్రిమినల్ చట్టాల అమలుపై జరిగే కీలక సమీక్షా సమావేశంలో చంద్రబాబు పాల్గొంటారు. రాత్రికి రైల్వే, ఎలక్ట్రానిక్స్-ఐటీ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో భేటీ అవుతారు. డిజిటల్ మౌలిక సదుపాయాలు, భవిష్యత్ సాంకేతిక ఆర్థిక వ్యవస్థలో ఆంధ్రప్రదేశ్ పాత్రపై చర్చిస్తారు. శనివారం భారత్ మండపంలో జరిగే నీతి ఆయోగ్ 10వ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశానికి సీఎం హాజరవుతారు.

## లిక్కర్ సిరీస్‌పై జగన్‌కు భయం పట్టుకుంది : షర్మిల

**అమరావతి**



లిక్కర్ స్కామ్‌లో నిజానిజాలు తేలేందుకు మాజీ సీఎం జగన్ విచారణను కోరాలని పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. దర్యాప్తునకు సిద్ధపడటం లేదంటే ఆయన తప్పు చేశారని అర్థమవుతోందన్నారు. వైసీపీ హయాంలో డిజిటల్ పేమెంట్ ఎందుకు జరగలేదో, వచ్చిన ఆదాయం ఎటుపోయిందో వెల్లడించాలన్నారు. లిక్కర్ మాఫియా థ్రిల్లర్ సిరీసతో వైసీపీకి, జగన్‌కు భయం పట్టుకుందన్నారు. ఆ భయాన్ని దూరం చేసేందుకు, కేడర్‌లో స్థైర్యం నింపేందుకే జగన్ మీడియా సమావేశాన్ని నిర్వహించారని చెప్పారు. గురువారం విజయవాడ ఆంధ్రరత్న భవన్‌లో ఆమె మీడియాతో మాట్లాడారు. 'సీఎంగా పనిచేసిన వ్యక్తి పోలీసులు, పోలీసు వ్యవస్థపై మాట్లాడిన తీరు బాధాకరం. పోలీసుల బట్టలు ఊడదీయిస్తాననడం ఏమిటి? విదేశాల్లో ఉన్నా పట్టుకుంటామని బెదిరించడం ఏమిటి? ఆయన సీఎంగా ఉన్న రోజుల్లో పోలీసులను ఎలా వాడుకున్నారో ప్రజలందరికీ తెలుసు. రఘురామరాజును అడిగితే మొత్తం చెబుతారు. నటి కాదంబరిని అడిగితే చెబుతుంది. 40 రోజుల పాటు ఆమెను బంధించలేదా? రాజశేఖర రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆరోపణలు వస్తే హుందాగా తీసుకునేవారు. లిక్కర్‌లో అవినీతి జరిగిందని జగన్‌పై ఆరోపణలు ఉన్నాయి. అసెంబ్లీ సమావేశాలకు హాజరై స్కామ్‌పై వివరణ ఇవ్వాలి' అని అన్నారు.

# జీవవైద్యం రక్షణతోనే జీవరాసుల మనుగడ సాధ్యము





చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్

కనిగిరి స్వర్ణ సాగరం మే 22

జీవవైవిద్యం రక్షణతోనే జీవరాసుల మనుగడ సాధ్యమని కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు.కనిగిరి శాఖ గ్రంథాలయం నందు గురువారం ఆంధ్రప్రదేశ్ జీవవైవిద్య మండలి,గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ జీవవైవిద్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్బంగా చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ జీవవైవిద్యం మానవ మనుగడకు అత్యంత అవసరమైనందున ప్రతిఒక్కరూ ప్రకృతి వనరుల పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. మొక్కలు, జంతువులు, నీటి సంరక్షణ తదితర ప్రకృతి వనరులను కాపాడుకుంటూ జీవవనరులను స్థిరమైన పద్ధతిలో వినియోగించుకునేలా విద్యార్థులకు చైతన్యం కల్పించారు.వ్యవసాయంలో రసాయనకి ఎరువులు వాడకాన్ని తగ్గించాలని తెలిపారు.జీవవైవిధ్య పరిరక్షణ అనేది ప్రతి మనిషి జీవితంలో ఒక భాగం కావాలన్నారు .ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలన్నారు.జెవివి జాతీయ నాయకులు గయాజ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణ కృషి చేయాలన్నారు.గేయ రూపంలో చెట్ల పై అవగాహన కలిగించారు.ప్రకృతి వనరులు సంరక్షణకు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో పర్యావరణ పరిరక్షణ పట్ల, జీవవైవిద్య పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యలు, జీవవైవిధ్య చట్టం 2002 పై విద్యార్థులకు అవగాహన కలిగించారు.అంతర్జాతీయ జీవ వైవిద్య దినోత్సవం సందర్భంగా ఈ సంవత్సరం "ప్రకృతితో సామరస్యం, స్థిరమైన అభివృద్ధి అనే నినాదంతో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని వక్తలు తెలిపారు.అనంతరం గ్రంథాలయంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకులు షరీఫ్, జీవవైవిద్య మండలి సభ్యులు,పారా లీగల్ వాలంటీర్,గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి

చిత్తూరు నెల్లూరు అనంతపురం

విలేకరులు కావలెను

సంప్రదించండి : 9440352036

# 200 బైక్ లు,10 ఆటోలు, 2కార్ లు సీజ్









కనిగిరి డి.ఎస్.పి సాయి ఈశ్వర్ యశ్వంత్

కనిగిరి స్వర్ణ సాగరం మే 22

ప్రకాశం జిల్లా ఎస్పి దామోదర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, కనిగిరి డి.ఎస్.పి సాయి ఈశ్వర్ యశ్వంత్ అధ్వర్యంలో 21.05.2025 న కనిగిరి సబ్-డివిజన్ లో ట్రాఫిక్ వయోలేషన్స్ పై స్పెషల్ డ్రైవ్ చేసిన పోలీసులు .ఇందులో భాగంగా హెల్మెట్, లైసెన్స్, ఆర్.సి బుక్ లేని, ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్ చేస్తున్నటువంటి సుమారు 200 బైక్ లు,10 ఆటో లు, 2 కార్ లు పోలీసులు సీజ్ చేసారు.ఇటీవల జరుగుతున్న రోడ్డు ప్రమాదాల దృష్ట్యా ఈ కార్యక్రమాన్ని జరిపినట్టు డి.ఎస్.పి సాయి ఈశ్వర్ యస్వంత్ తెలిపారు. ప్రజలు విధిగా హెల్మెట్ ధరించాలని, యువత ట్రిపుల్ రైడింగ్ చేయవద్దని అలానే తల్లి తండ్రులు ఎవరూ కూడా పిల్లలకి వాహనాలు ఇవ్వవద్దని కార్ లు ఉన్నవాళ్ళ పరిమిత వేగం లో మాత్రమే ప్రయాణం చేయాలని, ఆటో లో ఓవర్ లోడింగ్ చేసి ప్రయాణం చేయరాదని కనిగిరి డి.ఎస్.పి సాయి ఈశ్వర్ యశ్వంత్ సూచించారు.

# షేక్ అబ్దుల్ షాహీర్ ఆజాద్ వివాహా వేడుకల్లో పాల్గొన్న ఇంచార్జి దద్దాల,అబ్దుల్ గఫార్



కనిగిరి స్వర్ణ సాగరం మే 22

కనిగిరి పట్టణంలోని పవిత్ర ఫంక్షన్ హాల్ లో 8 వార్డు కౌన్సిల్లర్ జాస్మిన్ అబ్దుల్ షఫీ ఆజాద్ తమ్ముడు, షేక్ అబ్దుల్ కలామ్ ఆజాద్ -ఆసియాల కుమారుడు షేక్ అబ్దుల్ షాహీర్ ఆజాద్ వివాహా వేడుకలో కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్, కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ పాల్గొని నూతన వరుడిని ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సి సెల్ కార్యదర్శి కటికల వెంకట రత్నం,పులి శ్రీనివాసులరెడ్డి,గాంఢ్లపర్తి ఆదినారాయణ రెడ్డి,బొట్టు శ్రీను,అరుణోదర్, సయ్యద్ నాయిబ్ రసూల్, దాసరి మురళి,షేక్ ఖాదర్బాషా(బుజ్జి),సర్పంచ్ దమ్ము వెంకటయ్య,షేక్ మీరావలి, బారా షరీఫ్, నాగూర్ భి,ఇండ్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# వెలుతుర్ల వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న దద్దాల,అబ్దుల్ గఫార్



కనిగిరి స్వర్ణ సాగరం మే 22

కనిగిరి పట్టణంలోని 10వ వార్డు పాతూరులో వెలుతుర్ల నరసింహ-రమాదేవి కుమార్తె నవ్య శ్రీ కళ్యాణ మహోత్సవంలో కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్, కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ పాల్గొని నూతన వధువును ఆశీర్వదించి,శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్,రాష్ట్ర ఎస్సి సెల్ కార్యదర్శి కటికల వెంకట రత్నం, దాసరి మురళి, గాండ్లపర్తి ఆదినారాయణ, బొట్టు శ్రీను,అరుణోదర్, సయ్యద్ నాయబ్ రసూల్,ఇండ్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ శోభాయాత్రలో పాల్గొనే భక్తులకు మరియు యువకులకు ముఖ్య సూచనలు



కనిగిరి ఎస్సై టీ శ్రీరామ్

కనిగిరి స్వర్ణ సాగరం మే 22

కనిగిరి హనుమాన్ శోభాయాత్రలో పాల్గొనే యువకులు మోటార్ సైకిల్స్ యొక్క సైలెన్సర్ను ఊడదీసి శోభయాత్రలో పాల్గొన కూడదని ఒకే మోటార్ సైకిల్ పై ముగ్గురు వ్యక్తులు ప్రయానించ రాదని కనిగిరి ఎస్సై శ్రీరామ్ తెలిపారు.ఈ హనుమాన్ శోభాయాత్రలో మోటార్ సైకిల్ లో పాల్గొనే భక్తులు మద్యం తాగి వాహనాలు నడపకూడదు. హనుమాన్ శోభాయాత్ర వెళ్లే రూట్లో ఉన్న ఇతర మతాల యొక్క ప్రార్థనా మందిర్ వద్ద శోభాయాత్రలో ఉపయోగించి DJ లు ప్రార్థనా స్థలాల వద్ద ఆపు చేయవలెను. కొంత దూరం ప్రయాణించిన తర్వాత మళ్లీ శోభాయాత్రని కొనసాగించవచ్చు.హనుమాన్ శోభాయాత్ర కమిటీ ఆర్గ నైజర్స్ శోభాయాత్రలో పాల్గొనే యువకులకు ముందుగా సూచనలను తెలియపరచవలెనన్నారు. హనుమాన్ శోభాయాత్రను కనిగిరి పట్టణ పుర ప్రజలు యాత్రలో పాల్గొని ఇటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సహకరించాలాన్నారు.హనుమాన్ శోభాయాత్ర గార్లపేట రోడ్ లోని వెంకటస్వామి గుడి వద్ద ప్రారంభమై గార్ల పేట రోడ్ లో కనిగిరి డిఎస్పీ అక్కడినుండి గవర్నమెంట్ గర్ల్స్ హై స్కూల్, బొడ్డు సావిడి - కోట్ల బజార్, ఒంగోలు బస్టాండ్- రామాలయం వీధి, బొట్టుసావిడి - మహాలక్ష్మి చెట్టు,నాజ్ టీ పాయింట్ - ఎమ్మెస్సార్ రోడ్డు, వైఎస్ఆర్ రోడ్డు-కోర్టు,పామూరు బస్టాండ్ - హనుమాన్ టెంపుల్ కొత్తూరు జరుగును.కాబట్టి పట్టణ ప్రజలు శోభాయాత్రలో పోలీసువారికి సహకరించవలసింది ఆయన కోరడమైనది.

# సీఎం సహాయ నిధి పేదలకు పెన్నిధి

ఎమ్మెల్యే ఉగ్ర నరసింహ రెడ్డి

కనిగిరి స్వర్ణ సాగరం మే 22



సీఎం సహాయ నిధి పేదలకు పెన్నిదని కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి అన్నారు.కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు ముగ్గ బావి వీదికి చెందిన నాగూర్ భాషా తల్లికి రూ.95వేలు సీఎంఆర్ఎఫ్ చెక్కును గురువారం ఎమ్మెల్యే ఉగ్ర నరసింహరెడ్డి అందజేశారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే ఉగ్ర నరసింహ రెడ్డి మాట్లాడుతూ వైద్య పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులును సాధ్వినియోగం చేసుకోవాలనని ఆయన అన్నారు.

# "పార్టీ అంటే ప్రాణం "

## 'సోమిరెడ్డి తో నేసుదీర్ఘ రాజకీయప్రయాణం'

### పదవుల కోసం కాక పార్టీ కోసం పనిచేస్తున్న 'సీనియర్ కార్యకర్త పాతపాలెం శీనయ్య



తోటపల్లి గూడూరు స్వర్ణసాగరంమే22

హై స్కూల్ విద్య చదువుకుంటూ ప్రముఖ సినిమా హీరో నందమూరి తారక రామారావు చిత్రాలకు ఆకర్షితుడై ఆయన స్థాపించిన టిడిపి పై గల ప్రత్యేక అభిమానంతో తనకు కనీసం ఓటు హక్కు లేకపోయినప్పటికీ గ్రామాభివృద్ధి కోసం పాటుపడాలన్న తపన ఏర్పడింది. ఈ నేపథ్యంలో నెల్లూరు సహకార బ్యాంకు చైర్మన్గా పనిచేస్తున్న సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డితో పరిచయం ఏర్పడడం అతని సూచన మేరకు గ్రామ అభివృద్ధి కోసం పనిచేయడం జరిగింది.సోమిరెడ్డి టిడిపి జిల్లా అధ్యక్షునిగా ఆ తర్వాత 1994లో ఎమ్మెల్యేగా ఆయనకు అధిష్టానం టికెట్ ఇవ్వడం జరిగింది ఆ ఎన్నికల్లో కోడూరు గ్రామంలో ముఖ్యులను పరిచయం చేసి ఆ ఎన్నికల్లో సోమిరెడ్డి విజయానికి శీనయ్యగట్టి కృషి చేశారు.ఆనాటి నుంచి ఈనాటి వరకు ఆయన అడుగుజాడల్లో నడుస్తూ క్రమశిక్షణ గల కార్యకర్తగా తెలుగుదేశంలో అందరి నాయకులను మర్యాదగా గౌరవించడం ఆయా కార్యక్రమాలకు సమావేశాలకు రెగ్యులర్గా హాజరు అలుపెరగకుండా పనిచేస్తున్నారు ఆర్థికంగా బలం లేకున్నా చిన్న దుకాణం ద్వారా జీవనం సాగిస్తూ పార్టీ కార్యక్రమాలకు అధినేత అభిప్రాయానికి కట్టుబడిఎన్నికల్లో బూత్ ఏజెంట్గా పని చేయడం శీనయ్యలోని ప్రత్యేకతగా చెప్పవచ్చు అనడంలో ఎలాంటి సందేహం లేదు.వాస్తవాలను ప్రశ్నించే తత్వం కూడా ఉండడంతో నిజాయితీగా వ్యవహరిస్తారన్న పేరు సంపాదించుకున్నారుఅందరం కులమతాలకు అతీతంగా ఉండాలన్న తలంపుతో1999లో మానవత్వ చైతన్య సమితి స్వచ్ఛంద సంస్థ ఏర్పాటు చేసి కోడూరు పంచాయతీలో గిరిజన కాలనీలలో గిరిజనులనుచైతన్య పరుస్తూ వారి పిల్లలకు కావలసిన విద్యా ఉపకారణాలనుప్రతి సంవత్సరం అందిస్తున్నారు.టిడిపి అభివృద్ధిని నిరంతరం కోరుకుంటున్న శీనయ్యస్ఫూర్తిని స్థానికులు కొనియాడుతున్నారు

# నేడే నెల్లూరు పార్లమెంట్ మహానాడు

నెల్లూరు మే22

నెల్లూరు పార్లమెంట్ మహానాడు కార్యక్రమం శుక్రవారం ఉదయం 9:30 గంటలకు నెల్లూరులోని కనుపర్తిపాడు విపిఆర్ కన్వెన్షన్ సెంటర్ లో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు అభిమానులు ఈ మహానాడులో పాల్గొని విజయవంతం చేయాలని ఎంపీ కార్యాలయం నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు

# జనసేన పార్టీక్రియాశీలక సభ్యత్వాల కిట్లు పంపిణీ



3607 సభ్యత్వాల సేకరణ 53 మంది క్రియాశీలక వాలంటీర్లు

వెంకటాచలం స్వర్ణ సాగరం మే22

సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయం లో సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు ఆధ్వర్యంలో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ కిట్లు పంపిణీ చేయడం జరిగింది

దశాబ్ద కాలం పాటు జనసేన జెండా పట్టి గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి కష్టపడిన జన సైనికుల బాగోగులు వారి కుటుంబాలకి ఒక రక్షణ కల్పించే విధంగా జనసేన ని పవన్ కళ్యాణ్ గారు ఒక మంచి ఆలోచనతో ఈ యొక్క క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మొదలు పెట్టడం క్రియాశీలక సభ్యత్వం తీసుకున్న సభ్యులకి ప్రమాద బీమా ఐదు లక్షల రూపాయలు యాక్సిడెంట్ అయిన వారికి వైద్య నిమిత్తం 50 వేల రూపాయలు అందించే విధంగా ఈ యొక్క సభ్యత్వాన్ని రూపు దిద్దడం తోపాటు క్రియాశీలక సభ్యులు పార్టీలో భాగస్వాములుగా వారందరి పాత్ర ఉండేలా ఈ యొక్క కార్యం ని కొనసాగించడం ఎంతో ఆనందంగా ఉంది సర్వేపల్లి నియోజకవర్గంలో 3607 సభ్యత్వాలను నమోదు చేయించిన 53 మంది క్రియాశీలక వాలం టీర్లుగా పనిచేయడం నిజంగా ఎంతో గర్వంగా ఉంది ఇదే ఉత్సాహంతో ఇంకా బలంగా పార్టీని గ్రామస్థాయిలో బలోపేతం చేస్తూ ఎక్కువమందిని ఇంకా క్రియాశీలక సభ్యులుగా పార్టీలోకి ఆహ్వానిస్తామని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము.లిపవన్ కళ్యాణ్ గారి భావజాలం నచ్చి ఆయన నిజాయితీని నమ్ముకున్న సిద్ధాంతాన్ని నమ్మి పార్టీ కోసం కష్టపడిన వాళ్లని కష్టపడుతున్న వాళ్లని ఎప్పుడు కూడా పార్టీ గుండెల్లో పెట్టుకొని కాపాడుతుందని పవన్ కళ్యాణ్ గారు కాపాడ తారని మనస్ఫూర్తిగా నమ్మి నడుస్తున్న వారికి ఎప్పుడు కూడా అండగా ఉంటాం. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు నందు ఏఎంసి డైరెక్టర్ గుమ్మినేని వాణి భవాని నాయుడు, పినిశెట్టి మల్లికార్జున్, ఐటి టీం పసుపులేటి ప్రసాద్, ముత్తుకూరు మండల సీనియర్ నాయకులు రహీం, నారదాసు రవి, అశోక్ ,మస్తాన్, కిషోర్ ,చల్లా చెంచయ్య , మణి ,గండు ఆనంద్ , శరత్ ,తదితరులు పాల్గొన్నారు

# అంగరంగ వైభవం గా అభయ ఆంజనేయ స్వామి జయంతి



**చిత్తూరు, స్వర్ణ సాగరం, మే 22**

హనుమాన్ జయంతి పర్వదినాన్ని పురస్కరించుకొని చిత్తూరు నగరం లెనిన్ నగర్ లో ఐదు సంవత్సరాల క్రితం వెలసిన శ్రీ అభయ ఆజనేయ స్వామి దేవస్థానంలో ప్రతి సంవత్సరం అంగరంగ వైభవంగా జయంతి వేడుకలు నిర్వహిస్తూన్నారు. అలాగే ఈ సంవత్సరం అనగా గురువారం హనుమంత్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్వామివారి మూలవిరాట్ కు ప్రత్యేక పూజలు, అభిషేకం నిర్వహించి గణపతి పూజ, పుణ్యా వచనం ప్రధానమండ పారాధన,నవగ్రహ హెూమం నిర్వహించి, పూర్ణాహుతి కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశారు.అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. శ్రీరామ కోటి భజనలు చేశారు.అనంతరం సుమారు 1500 మంది భక్తులకు అన్నదానం నిర్వహించి సీతారాముల కల్యాణాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ఆలయ ధర్మకర్తలు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.శ్రీ వీరాంజనేయ స్వామిదర్శించుకునేందుకు అధిక సంఖ్యలో ప్రజలు హాజరై స్వామివారిని దర్శించుకున్నారు.

# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



**విడవలూరు, స్వర్ణసాగరం :**

విడవలూరు మండలం దంపూరు గ్రామంలో సర్పంచ్ సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో వెలసినటువంటి శ్రీ అభయాంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి పూజ నిర్వహించి స్వామి కృపకు పాత్రులు అయినారు, అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సురేందర్ రెడ్డి మాట్లాడారు అభయాంజనేయ స్వామి ఆశీస్సులు గ్రామస్తులందరిపై ఉండాలని గ్రామం పాడిపంటలతో వర్ధిల్లాలని అన్నారు . ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ప్రసాద్ శర్మ, ఎంపీటీసీ భానుప్రకాష్, శివరాం రెడ్డి, చిరంజీవి, కాసా ఉదయ్, సుమంత్,సాయి, భక్తులు పాల్గొన్నారు.

# 15 కుటుంబాలకు ఫలసరుకులు,కూరగాయలు,రొఖం అందుచేత.



**వాకాడు స్వర్ణసాగరం మార్చి 22**

వాకాడు మండలం బాలిరెడ్డిపాళెం గ్రామంలో కొడవలూరు రాధాకృష్ణారెడ్డి నాల్గవ వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులు కొడవలూరు భక్తవత్సల రెడ్డి పుట్టం వెంకటేశ్వరరెడ్డి,అనూరాధమ్మలు 15 కుటుంబాలకు ఫలసరుకులు, కూరగాయలు రొఖ?ం అందచేశారు. ఈ సందర్భంగా హేమంత్ స్వామి,శేషాద్రి స్వామి మాట్లాడుతూ రాధాకృష్ణారెడ్డి వర్ధంతి సందర్భంగా 15 కుటుంబాలను ఆదుకోవడం ముదావహమని ఈ సందర్భంగా దాతలకు ధన్యవాదములు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో శివ,సాయిబాబు,పవన్,రూపేష్ తదితరులు పాల్గొన్నారు.

# డోర్నకల్ తహశీల్దార్ కు అంబేద్కర్ సేవా సంఘం కమిటీ సభ్యుల సన్మానం

**స్వర్ణసాగరం డోర్నకల్ మే 22**



డోర్నకల్ మండల నూతన తాహశీల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన ఇమ్మానియేల్,ను అంబేద్కర్ సేవా సంఘం కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. గురువారం తహశీల్దార్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్ని వర్గాల ప్రజలకు అందేలా చూడాలని అలాగే డోర్నకల్ లో నెలకొన్న రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తహసీల్దార్ ను కోరారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నాయిని వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు ఏపూరి రమణయ్య, సలహాదారులు జిల్లా జాన్ విలియమ్స్, మాజీ వార్డ్ కౌన్సిలర్ బోరగళ్ళ శరత్, కార్యదర్శి పెరలా నర్సయ్య, సంస్కృత కార్యదర్శి కొత్తపేల్లి నర్సింగరావు, ఆర్గనైజర్ జి.పౌల్ జాన్ ,తదితరులు ఉన్నారు

# శ్యామసుందరపురంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**ముఖ్య అతిథిగా పాల్గొన్న బీజేపీ కోట మండల అధ్యక్షులు పులి సురేష్**

**పులి సురేష్ ను ఘనంగా సత్కరించి స్వాగతం పలికిన కమిటీ సభ్యులు**

**కోట స్వర్ణసాగరం మార్చి 22**

కోట మండలం శ్యామసుందర పురం కాలనీలో సాయిబాబా గుడి ప్రాంగణంలో ఉన్న శ్రీశ్రీ అభయ ఆంజనేయస్వామికి హనుమాన్ జయంతి సందర్భంగా గురువారం ఆలయ నిర్వహకులు ఊటికంటి హనుమంతురెడ్డి,కలగంద రమణయ్య ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బీజేపీ కోట మండల అధ్యక్షులు పులి సురేష్ ను ఆలయ కమిటీ సభ్యులు శాలవాలతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు.ఈ నేపథ్యంలో శ్రీశ్రీశ్రీ అభయ ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు



అందించారు.ఈ సందర్భంగా బీజేపీ కోట మండల అధ్యక్షులు పులి సురేష్ మాట్లాడుతూ ముందుగా ఆంజనేయ స్వామి ఆశీస్సులు అందరిపై ఎల్లవేళలా ఉండాలని కోరుతూ అందరికి హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు.తమను ఈదైవ కార్యానికి ముఖ్య అతిథిగా ఆహ్వానించిన ఆలయ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. హనుమాన్ జయంతి సందర్భంగా గురువారం సాయంత్రం కోట పట్టణంలో జరగబోయే భారీ బైక్ ర్యాలీలో భక్తులందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా పులి సురేష్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పనబాక కోటేశ్వరరావు, వెంకటేశ్వర్లు,సారంగం రమేష్ బాబు, అంబరీష్,వంజివాక విక్రమ్,ఆలయ కమిటీ సభ్యులు సుబ్రహ్మణ్యం రెడ్డి,అనిల్ కుమార్,శ్రీను,బాలాజీ, మోహన్,ఆంజనేయ స్వామి భక్తులు పాల్గొన్నారు.

# గ్రామస్తులు నిల్లు- ఎన్జీవోలు ఫుల్లు



**మొక్కుబడిగా సాగిన ప్రజాభిప్రాయ సేకరణ**

**పెళ్లకూరు స్వర్ణసాగరం మే 22.**

మండలంలోని పాలచూరు పంచాయతీ పరిధిలో కొత్తగా నిర్మిస్తున్న ఓ నూతన పరిశ్రమ నిర్మాణం కోసం గురువారం చేపట్టిన పర్యావరణ ప్రజాభిప్రయ సేకరణ కార్యక్రమానికి గ్రామస్తులు నిల్ గాను, ఎన్జీవోలు ఫుల్ గాను వెరసి కార్యక్రమం మొక్కుబడిగా జరిగింది. ఏపీఐఐసీ సెజ్ పాలచూరు పంచాయతీ పరిధిలోని సర్వే నంబర్ 6, 7, 416లలో 22.49 ఎకరాలు విస్తీర్ణంలో మెస్సర్స్ దమ్ము బయో ఫ్యూయల్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ నిర్మాణం కోసం స్థానిక ఆర్డిఓ కిరణ్మయి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈఈ రాజశేఖర్ ఆధ్వర్యంలో ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం చేపట్టారు. పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమానికి సంబంధించి మండల స్థాయి రెవెన్యూ అధికారులకు, పంచాయతీ పాలకులకు, మీడియా ప్రతినిధులకు, పంచాయతీ పరిసర గ్రామాల ప్రజలకు ఎలాంటి సమాచారం లేకపోవడంతో ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమానికి ముగ్గురు నలుగురు గ్రామస్తులు మొక్కుబడిగా వచ్చి వెళ్లిపోయారు. ఇప్పటికే పంచాయతీ పరిధిలో ఉన్న పలు పరిశ్రమలు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చి గ్రామ అభివృద్ధి పై ఎలాంటి చొరవ చూపలేదని కొందరు స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. పరిశ్రమల స్థాపన వల్ల భూగర్భ జలాలు కాలుష్యం కావడంతో తాగునీటికి అనేక కష్టాలు పడుతున్నట్లు స్థానికులు ఆరోపించారు. కానీ కార్యక్రమానికి విచ్చేసిన ఎన్జీవోలు మాత్రం పరిశ్రమ స్థాపనను 100% ఆహ్వానిస్తున్నామని, స్థానికులకు ఉపాధితో పాటు పర్యావరణం పెంపొందించుకోవడం కోసం పదివేల మొక్కలు నాటి పెంచాలన్నారు. కార్యక్రమం అంతా ఎన్జీవోలతో నిండిపోవడంతో అక్కడ ఏమి జరుగుతుందో తెలియని అయోమయ పరిస్థితిలో గ్రామస్తులు ఉండిపోయారు. ఈ సందర్భంగా ఆర్డీవో కిరణ్మయి మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు పరిశ్రమ నిర్మాణం జరుగుతుందని, స్థానికులకు ఉపాధి అవకాశం దక్కుతుందని, పర్యావరణ సమతుల్యం కాపాడేలా అన్ని చర్యలు చేపడతామన్నారు. ప్రముఖ పారిశ్రామికవేత్త కట్ట సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరిశ్రమల స్థాపన కోసం, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం కృషి చేస్తున్నారని వారి ఆశయాల సాధన కోసం తామంతా కట్టుబడి ఉంటామన్నారు. పరిశ్రమ మేనేజర్ దమ్ము కిషోర్ బాబు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ రాజశేఖర్, పిఆర్ ఓ గ్రేస్ రాజా, తాసిల్దార్ ద్వారకానాథ్ రెడ్డి, వీఆర్వో మోబినా, శ్రీనివాసులు, సిఐ సంగమేశ్వర రావు, ఎస్సై నాగరాజు, నాయకులు పెళ్లూరు అనిల్ కుమార్ రెడ్డి, దువ్వూరు సతీష్ రెడ్డి, సర్వేయర్ సూర్య, వివిధ ప్రాంతాల ఎన్జీవో సంఘాల నాయకులు పాల్గొన్నారు.

**ఎన్జీవో సంఘాలు ఆందోళన....**

పర్యావరణ ప్రజాప్రయ సేకరణ నిమిత్తం పాలచూరుకు వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన ఎన్జీవో సంఘాలకు పరిశ్రమ యాజమాన్యం కనీస సదుపాయాలు ఏర్పాటు చేయకపోవడంతో పాటు కనీసం టి ఏ డి ఎ కూడా చెల్లించకుండా ఫోన్ స్విచ్ ఆఫ్ చేయడంతో వారంతా ఆందోళన దిగారు. ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 2.30గంటల వరకు కొనసాగిన ఈ కార్యక్రమానికి దూర ప్రాంతాల నుంచి వచ్చిన ఎన్జీవోలకు మంచినీళ్లు, భోజన సదుపాయం కూడా లేకపోవడంతో వారంతా ఆగ్రహం వ్యక్తం చేశారు. టీఎ, డిఎ లు చెల్లించకుండా కంపెనీ ప్రతినిధులు ఫోన్ స్విచ్ ఆఫ్ చేయడంతో ఎన్జీవోలంతా ఆందోళనకు దిగారు. సమాచారం అందుకొని అక్కడికి చేరుకున్న కంపెనీ ప్రతినిధులు ఎన్జీవోలతో మాట్లాడి సర్దుబాటు చేసుకున్నారు. కంపెనీ ప్రతినిధుల తీరుపై స్థానికులు పలు విమర్శలు చేస్తున్నారు.

# అంగరంగ వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు

**బండారు గుంటలో 500 మందికి అన్నసంతర్పణ**

**స్వర్ణ సాగరం ఓజిలి మే 22:**



మండలంలోని రావిపాడు పంచాయతీ బండారు గుంట గ్రామంలో హనుమాన్ జయంతి వేడుకలను అంగరంగ వైభవంగా గురువారం గ్రామస్తులు నిర్వహించారు. గ్రామంలోని ఆంజనేయస్వామి విగ్రహం కు గ్రామస్తులంతా కలిసి పండితుల మంత్రోశ్చ రణలు నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించారు. పండితులు ఉదయం ఆంజనేయ స్వామి కు పాలాభిషేకం, అభిషేకాలు హారతులు పట్టి ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. గ్రామస్తులంతా స్వామి వారిని దర్శించుకుని పూజలు చేసి నైవేద్యాలు సమర్పించారు. మధ్యాహ్నం 500 మందికి అన్నదాన కార్యక్రమం కార్యక్రమం నిర్వహించారు. రాత్రి స్వామివారికి నైవేద్యాలు సమర్పించి భక్తులకు తీర్థ ప్రసాదాలను వితరణ చేశారు. కొంతసేపు గ్రామస్తులు ఆంజనేయస్వామి దండకం పాఠించారు. గ్రామానికి చెందిన కాటూరు రమణారెడ్డి, మైలం హనీష్ రెడ్డి, ఎర్రమాక మల్లికార్జున, ఎర్రమాక శ్రీనివాసులు, ఎరమాక గోపి, జడపల్లి నాగరాజు, మునగాల వెంకట కృష్ణయ్య పూజల నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు.

# ఘనంగా సాయి బాబా కు ప్రత్యేక పూజలు

**ఉభయకర్తలుగా మందిర నిర్మాణ కర్తలు**

**ఉచ్చూరు హరనాథ్ రెడ్డి, శోభారాణి దంపతులు**

**250 మంది భక్తులకు అన్నదానం**

**స్వర్ణ సాగరం ఓజిలి మే 22:**



మండల పరిధిలోని మానమాల సాయిబాబా మందిరంలో మందిర నిర్మాణ కర్తలు ఉచ్చూరు హరనాథ్ రెడ్డి, శోభారాణి దంపతులు సాయిబాబాకు గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం కాగడ హారతి సాయినాథుని మేల్కొల్పి కాకఢా హారతి తో పూజలను ప్రారంభించారు. ఆలయ నిర్మాణకర్తలు కట్టా విష్ణువర్ధన్ రెడ్డి, సాయి సుజన రెడ్డి గోత్రనామాలపై పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం సాయిబాబా కు అభిషేకాలు హారతులు ఇచ్చి వినాయకస్వామి, దత్తాత్రేయ స్వామి, శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సాయినాథుని పుష్పాలతో అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. గ్రామానికి చెందిన ఉచ్చూరు హరనాథ్ రెడ్డి, శోభారాణి దంపతులు ఉభయ కర్తలుగా వ్యవహరించి 250 మంది భక్తులకు అన్నసంతర్పణ నిర్వహించారు. సాయంత్రం ధూప్ హారతి తో సాయినాథునికి పూజలు చేశారు. రాత్రి పల్లకి ఉత్సవం వైభవంగా నిర్వహించారు. సేజ్ హారతి నిర్వహించి భక్తులకు సాయిబాబా దర్శనం కల్పించి తీర్థప్రసాదాలను వితరణ చేశారు.

# ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యవంతులుగా ఉండండి





## ప్రతి రైతు ఇంట్లో దేశాయ్ అవును పెంచుకోండి

## - రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు మాగంటి గోపాల్ రెడ్డి

పూతలపట్టు స్వర్ణ సాగరం మే 22:

ప్రకృతి వ్యవసాయంతో ప్రజల ఆరోగ్యం వంతులుగా ఉంటారని రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు మాగంటి గోపాల్ రెడ్డి అన్నారు. పూతలపట్టు మండలం పి కొత్తకోట శ్రీనివాస కళ్యాణం మండపంలో గురువారం ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ నేటి సమాజంలో రసాయనక ఎరువులతో పండించే పదార్థాలు తినడం వల్ల చిన్నపిల్లల నుండి పెద్దవాళ్ల వరకు అనేక జబ్బులతో బాధపడుతున్నారని. దీన్ని నివారించాలంటే ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం పద్ధతిలో పంటలు పండించాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ప్రకృతి వ్యవసాయానికి ప్రత్యేకనిధులుఅందించనున్నారని.రాబోయే తరం బాగుండాలంటే నేటి తరంలో ఉన్న మనం ప్రకృతి వ్యవసాయంతో రాబోయే తరం వారికి ఆదర్శంగా నిలవాలన్నారు. ప్రకృతి వ్యవసాయానికి రైతులకు ఎలాంటి సహాయ సహకారాలైన అందిస్తామని తెలిపారు. ఎస్ పీ కే ప్రచారకులు చందు కుమార్ రెడ్డి మహారాష్ట్ర చెందిన సుభాష్ పాలేకర్ కొన్ని సంవత్సరాలుగా ప్రకృతి వ్యవసాయంపై దేశమంతా తిరుగుతున్నాడని ప్రతి ఒక్కరు ఆయన ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ప్రకృతి వ్యవసాయం కావాల్సింది ఆవు పంచతం. ఆవు పేడ. పచ్చి శనగలు పిండి. బెల్లము. పుట్టమన్ను. వీటి ద్వారా జీవమృతాన్ని తయారు చేస్తారని ( బీజామృతం. జీవామృతం. గణామృతం. అచ్చాదాన. వాప్సా) వీటిని గురించి రైతులకు అవగాహన కల్పించారు. ప్రకృతి వ్యవసా యంతో పండించే కూరగాయలు వరి వీటన్నిటిని మనం తింటే క్యాన్సర్ వ్యాధులు. గుండె జబ్బులు. షుగర్ వ్యాధులు రావన్నారు. వ్యవసాయ బోరు నీరు కన్నా మనం వ్యవసాయ భూముల్లో కుంటని తవ్వుకొని వర్షపు నీటిని నిల్వ చేసుకుని ఆ నీటిని పంట పొలాలకు వాడితే అధిక దిగుబడులు వస్తాయన్నారు. ప్రస్తుత సమాజంలో రైతులకు శాతం రసాయన ఎరువులు పైనే ఆధారపడి పంటలు పండిస్తున్నారని. వీటివల్ల ప్రతి ఇంట్లో డబ్బులు వచ్చే ప్రమాదం ఉందన్నారు. ఆలస్యమైన ప్రకృతి వ్యవసాయం ద్వారానే పంటలు పండించుకోవాలన్నారు. ప్రకృతి వ్యవసాయంలో వరి సాగులో అనేక పద్ధతులు. ఎవరి విత్తనాలు ఉన్నాయని వాటిని పండించి ఆహారగా తీసుకుంటే క్యాన్సరు గుండె జబ్బులు దూరమయ్యే అవకాశాలున్నాయన్నారు. రసాయన ఎరువులు వాడి ప్రకృతిని మనమే నాశనం చేస్తున్నారని. ప్రకృతిని నాశనం చేస్తే ప్రకృతి మనమల్ని నాశనం చేస్తుందని ప్రతి రైతు తెలుసుకోవాలన్నారు. ప్రకృతి వ్యవసాయంలో వరి పంటలో ఎలాంటి సహాయ సహకారం కావాలన్నా రైతులకు అందిస్తానని ఆయన తెలిపారు. ప్రకృతి రైతు వినోద్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఇంట్లో నాటు దేశాయ్ అవును పెంచుకుంటే ఎలాంటి జబ్బులు రావు అన్నారు. ఆవు ద్వారా వచ్చే పంచితము. పేడ. ప్రకృతి వ్యవసాయంతో పాటు అనేక జబ్బులకు వాడుతారన్నారు. ప్రస్తుతం ఆవు పేడ పిడకలుగా తయారుచేసి వాటిని ఎండబెట్టి మార్కెట్లో అమ్ముకుంటే మంచి లాభాలు వస్తాయన్నారు. ఈపిడకలతో ఇంటిదగ్గర పొగ వేసుకుంటే అనేక జబ్బులు దూరమవుతాయి అన్నారు. ఆవు పిడకలతో దేవాలయాల వద్ద హెూమాలు చేస్తారన్నారు. బయట దొరికే అగరబ్తీలు కెమికల్స్ తో తయారు చేస్తారని. వాటిని వాడుకూడదన్నారు. మనం ఇంటి దగ్గరే ఆవు పిడకల పైన ఎండినతుంగ గడ్డలు వేస్తే సువాసన వెదజల్లతాయన్నారు అన్నారు. రైతులు ఎక్కువ శాతం పంటలకు యూరియా వాడతారన్నారు. వాటి బదులు ఆవు పంచతాన్ని నిల్వ ఉంచి నీడలో ఇసుక బోసి ఇసుకలో పంచదాన్ని పోయడం వల్ల ఇసుక నల్లగా జరుగుతుంది.. ప్రతిరోజు వచ్చే పంచతంతో ఇసుకలో పోసి మిక్స్ చేసి నీడలా ఆరబెట్టి పంటలకు ఆ ఇసుకను చల్లితే చీడ పురుగులు చనిపోయి పంటలుఅధిక దిగుబడి వస్తాయన్నారు. అదేవిధంగా ఎద్దుల గానితో తీసే నూనె వాడుకోవాలన్నారు. ప్రస్తుతం ఎద్దులు ఎద్దులు బండికి గిరాకీ ఉందని. ఎవరైనా ఎద్దుల బండి ఉంటే ప్రస్తుతం బాడుగలకు తీసుకుని వెళ్తున్నారని తెలిపారు. 50 సంవత్సరాల క్రితం మన తల్లిదండ్రులు చేసే విధానాన్ని ప్రస్తుతం మనం ప్రకృతి వ్యవసాయం పేరుతో చేస్తున్నామని తెలిపారు. తిరుపతి గ్రామీణాభివృద్ధి సమస్త కార్యదర్శి డాక్టర్ మాట్లాడుతూ జీవ వైవిద్య దినోత్సవాన్ని పురస్కరించుకొని రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పిస్తున్నామని. రాబోయే తరానికి ప్రకృతి వ్యవసాయం గురించి తెలియజేయడమే ప్రధాన లక్ష్యమన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయానికి బడ్జెట్లో 2450కోట్లు కేటాయించిందన్నారు.ప్రతి రైతు ప్రజలు తమ పొలంలో గాని ఇంటి దగ్గర గాని 20ఐ20 తో భూమిని చదును చేసుకుని ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో కూరగాయలు పండించుకుంటే కుటుంబానికి సరిపోతుందన్నారు. మహారాష్ట్ర చెందిన సుభాష్ పాలేకర్ దేశంలో జనాభా రసాయన ఎరువులతో అనేక జబ్బులతో చనిపోతున్నారని ప్రతి రాష్ట్రం తిరిగి ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. ఆయన ఆదర్శంగా తీసుకొని మేమందరం టీమ్గా ఏర్పడి ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. ఈ సదస్సులో రైతులకు జీవామృతం తయారు చేసే విధానాన్ని నేర్పించి కూరగాయ పంటలు ఎలా వేసుకోవాలనేది రైతులకు లైవ్ ద్వారా నేర్పించారు.ఈ కార్యక్రమంలో రైతు నాయకుడు చంగల్రాయిరెడ్డి. రైతులు రాజారత్నం రెడ్డి. ప్రభాకర్ రెడ్డి. కృష్ణమూర్తి రెడ్డి. బాబు కిరణ్. వెంకట నరసింహులు. జగన్నాథరెడ్డి. వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు



# పద్మభూషణ్ డాక్టర్. మెగాస్టార్ చిరంజీవి సీనియర్ అభిమానులకు సన్మానం

వరదయ్యపాలెం స్వర్ణ సాగరం మే 22





అఖిలభారత మెగాస్టార్ చిరంజీవి రాష్ట్ర యూత్ అధ్యక్షుడు స్వామి నాయుడు ఆదేశాల మేరకు.వరదయ్యపాలెంలో సత్యవేడు నియోజకవర్గ మెగాస్టార్ చిరంజీవి యూత్ అధ్యక్షులు తడ శ్రీనివాసులు ఆధ్వర్యంలో మెగాస్టార్ చిరంజీవి సీనియర్ అభిమానులకు ఘనంగా సన్మాన కార్యక్రమం.సన్మాన కార్యక్రమం తర్వాత సీనియర్ అభిమానులు మాట్లాడుతూ.తమ ప్రియతమ అభిమాన నాయకుడు పద్మ భూషణ్ డాక్టర్ మెగాస్టార్ చిరంజీవి ఆయన తెరపై నటనకే కాకుండా ఆయన వ్యక్తిగత జీవితంలో ఆయన వ్యక్తిత్వానికి, ఆయన సేవ హృదయానికి, వీరాభిమానులం మనీ, విమర్శకులు సైతం వేలెత్తి చూపలేని గుణం తమ అభిమాన నటుడు కి మాత్రమే సొంతమని , ఆయన జీవితంలో ఆయన నడుచుకున్న తీరు ఆయన గుణగణాలు ప్రతి ఒక్కరికి ఆదర్శమని తెలిపారు ఆయన 100 సంవత్సరాలు చల్లగా ఉండాలని ఆయన అభిమానులకే కాకుండా రెండు రాష్ట్రాల్లోని పేదలకు సేవలు అందించాలని కోరుకున్నట్లు సీనియర్ అభిమాన తెలిపారు. ఈ కార్యక్రమంలో. టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ నిర్మల్ కుమార్, భారత్ గ్యాస్ అధినేత వెంకటేశ్వర్లు, వేలూరు, చిరంజీవి, పసుపులేటి విజయ్ కుమార్, శ్రీధర్, శిరీష, శేఖర్, రెడ్డి శేఖర్, సీనియర్ అభిమానులు, గౌరీ శంకర్ థియేటర్ అధినేత, శేఖర్, ఎన్ టీవీ నయీం భాయ్, హెచ్ ఎం టి సురేష్, 10 టీవీ దొడ్డి శేఖర్, పురుషోత్తం, బలరామయ్య, త్యాగరాజు,నరేష్, అలీస్ బాయ్, సాయి, రోహిత్, తదితరులు పాల్గొన్నారు.

# రజకుల సమస్యలను పరిష్కరించాలి



## అధికారులు స్థలం మంజూరు చేయాలి

## దోబీ ఘాట్ నిర్మాణం కు కృషి చేస్తా

## టిడిపి సీనియర్ నేత దారా అంకయ్య

స్వర్ణ సాగరం ఓజిలి మే 22:

ఎన్నో ఏళ్లుగా రజకులు పడుతున్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని టిడిపి సీనియర్ నేత దారా అంకయ్య పేర్కొన్నారు. మండలంలోని కురుగొండ గ్రామంలో రజకును గురువారం కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సందర్భంగా 40 ఏళ్లుగా గ్రామంలో దోబీ ఘాట్ లేక రజకులు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. 50 కుటుంబాలకు చెందిన రజకులు దోబీ ఘాట్ సౌకర్యం లేక చెరువులు, వాగులు, గుంటలలోకి వెళ్లి బట్టలు శుభ్రం చేసే క్రమంలో ప్రమాదాలు వారిని పడుతున్నారని తెలియజేశారు. రజకులు పలుమార్లు టోబి ఘాట్ కు స్థలం కేటాయించాలని అధికారులకు విన్నవించినా ఫలితం లేదన్నారు. దోబీ ఘాట్లు ఉంటే బట్టలు శుభ్రం చేసుకునేందుకు వీలుగా ఉంటుందని తెలియజేశారు. అధికారులు స్పందించి ధోబి ఘాట్ కు స్థలం కేటాయించాలని విన్నవించారు. అధికారులు దోబీ ఘాట్ కు స్థలం కేటాయిస్తే నియోజకవర్గం ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ తో మాట్లాడి నిధులు మంజూరైయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# చెత్త సంపద కేంద్రాలతో గ్రామాలు పరిశుభ్రం




ఈఓపిఆర్డి ఎం రేణుక

స్వర్ణ సాగరం ఓజిలి మే 22:

గ్రామాల్లో చెత్త సంపద కేంద్రాల నిర్వహణతో గ్రామాలు పరిశుభ్రంగా ఈఓపిఆర్డి ఎం రేణుక అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో తొమ్మిది గ్రామ పంచాయతీలకు చెత్త తరలించే బండ్లను గురువారం ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ పంచాయతీలలో ప్రజలు చెత్తను పారిశుధ్య కార్మికులకు అందించాలన్నారు. కార్మికులు చెత్తను కేంద్రాలకు తరలించి ఎరువులు తయారుచేసి పంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తారని తెలిపారు. సర్పంచుల భాగస్వామ్యంతో పంచాయతీ కార్యదర్శులు కేంద్రాలను నిర్వహించాలన్నారు. గ్రామ పంచాయతీలు పరిశుభ్రంగా ఉంటే ప్రజలు ఆరోగ్యవంతంగా జీవించ వచ్చునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లలితమ్మ, వైఎస్ఆర్ సీపీ నాయకులు బట్టా పృథ్వి కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# రెజ్లింగ్ క్రీడాకారులకు సన్మానం.

నాయుడుపేట,స్వర్ణ సాగరం మే 22.



పనబాక భూ లక్ష్మి సేవా సమితి ఆధ్వర్యంలో నాయుడుపేట పట్టణంలో 6 మంది రెజ్లింగ్ క్రీడాకారులు % వారి కోచ్ ఉదయ్ కుమార్ ను పనబాక గంగ బాబు ఘనంగా సన్మానించారు. ఈ నెల 17,18 తేదీల్లో చిత్తూరులో జరిగిన అండర్ 17 జాతీయ రెజ్లింగ్ పోటీల్లో పనబాక సంతోష్,గుమ్మడిపూడి గ్రీష్మంత్,కాగితాల ముత్యాలయ్య,మేర్లపాక చరణ్,ఒంగోలు హజరతయ్య,తొప్పాని రోహిత్ లు బంగారు పతకం సాధించారు. ఈ నెల 25,26,27 తేదీల్లో చండీఘర్ లో జరగనున్న అండర్ 17 జాతీయ రెజ్లింగ్ పోటీల్లో పాల్గొనేందుకు వెళుతున్న వారికి శాలువాలు కప్పి, పూల మాలలు వేసి ఘనంగా సన్మానించారు మరియు రైలు ప్రయాణములో వారికి అవసరమైన పౌష్టిక ఆహారాన్ని అందజేశారు.

# బంగారుపాళ్యం మండల వైస్సార్సీపీ బీసీ సెల్ అధ్యక్షుడు మొగిలీశ్వర్ కు సన్మానం





బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.మే 22

బంగారుపాళ్యం మండల వైఎస్సాఆర్ పార్టీ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నిక కాబడిన మాజీ రాష్ట్ర వడ్డెలు కార్పొరేషన్ డైరెక్టర్ బంగారుపాళ్యం మండలం బోడబండ్ల గ్రామానికి చెందిన జంగం మొగిలీశ్వర్ ను బుధువారం తమ స్వగ్రామం బోడబండ్ల గ్రామంలో తమ గ్రామస్థులకు ఆధ్వర్యంలో ఘనంగా సన్మా నిచడం జరిగింది ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ బోడబండ్ల గ్రామానికి మండల అధ్యక్షులు పదవి రావడం సంతోష కరమని అన్నారు.ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ నిర్మల మొగిలేశ్వర్,ఎంపీటీసీ హరిబాబు,నాయకులు త్యాగరాజులు,హరిబాబు,పి మొగిలీశ్వర్, గోపినాయుడు,నరేష్, చిరంజీవి,మురళి, పూర్ణచంద్ర వైఎస్సాఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గున్నారు

# కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్ర శేఖర్ కి సన్మానం.



నాయుడుపేట,స్వర్ణ సాగరం మే 22.

కేంద్ర గ్రామీణ అభివృద్ధి కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ను సూళ్లూరుపేట నియోజక వర్గం జనసేన పార్టీ ఇన్చార్జి ఉయ్యాల ప్రవీణ్ ఘనంగా సన్మానించారు.ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వర్చువల్ గా దేశవ్యాప్తంగా జరుగుతున్న అమృత్ భారత్ స్టేషన్ ప్రారంభోత్సవం కార్యక్రమంలో భాగంగా ఆధునీకరించిన ఆంధ్ర ప్రదేశ్ లోని సూళ్లూరుపేట రైల్వే స్టేషన్ ను గురువారం మంత్రి పెమ్మసాని గారు నియోజక వర్గ ఎంఎల్ఏ డా. నెలవల విజయ శ్రీ గారితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పెమ్మసాని గారిని ఉయ్యాల ప్రవీణ్ మర్యాద పూర్వకముగా కలిశారు.అనంతరం శాలువా కప్పి పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# అసాంఘిక కార్యకలాపాలకు నిలయమైన తుంబకుప్పం ఆర్బికే

బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.మే 22



చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండల పరిధిలోని తుంబకుప్పం గ్రామ పంచాయతీలో గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రం ప్రస్తుతం అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారింది. రైతు భరోసా కేంద్ర సిబ్బంది ఎప్పుడు వస్తారో ఎప్పుడు రారో తెలియని పరిస్థితి ఏర్పడింది.ఎప్పుడు చూసినా తాళం వేసి ఉంటుందని గ్రామ రైతులు వాపోయారు.రైతు భరోసా కేంద్రం ముళ్లపోదలతో,మందు బాటిల్లతో నిండిపోయింది. రైతుల సంక్షేమం కోసం నిర్మాణం చేసిన ఆర్బికే పరిసర ప్రాంతాలంతా మందు బాటిల్లతో,చెత్తాచెదారాలతో నిండిపోయి ఉండడాన్ని చూసి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని గ్రామ రైతులు కోరుతున్నారు

# వీధి నాటకాలు ప్రదర్శిస్తూ ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమాలు.



నాయుడుపేట, స్వర్ణ సాగరం మే 22.

ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాలతో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,జిల్లా ఎయిడ్స్ నివారణ,నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో మన సంస్కృతి కళా సంస్థ బృందం వారు గురువారం వీధి నాటకాలు ప్రదర్శిస్తూ హెచ్. ఐ.వి ,ఎయిడ్స్ పై అవగాహన కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయుడుపేట ఆర్టీసీ బస్టాండ్, విన్నమాల ప్రాంతాలల్లో ఎయిడ్స్ ఏక్ట్ 2017 పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ రెడ్డెప్ప బృందం వారు వీధి నాటకాలు ప్రదర్శించారు.క్షయ వ్యాధి,ఎయిడ్స్ పై నివారణ చర్యలు,సుఖ వ్యాదులు పై తగిన చర్యలు ఎలా తీసుకోవాలో అధి కారులు వివరించారు.తగిన జాగ్రత్తలు, సూచనలు, సలహాలు ప్రజలకు తెలియజేసారు.ఎయిడ్స్ వ్యాధి గ్రస్తుల పట్ల వివక్ష,చిన్న చూపు తగదని వారిపై ప్రేమను కనుపరచాలని కార్య క్రమం ద్వారా తెలియజేశారు. ఈ కార్య క్రమంలో నవ జీవన్ సి. సి.ప్రాజెక్టు మేనేజర్ కె.బాలాజీ, ఓ. ఆర్.డబ్ల్యులు శ్రావణి,సాయి లక్ష్మి, ఏ. ఎన్.ఏం. జి.శ్రీ లత, పి.ఇ.లు తదితరులు పాల్గొన్నారు.

# మండల మెజిస్ట్రేట్కు శుభాకాంక్షలు తెలిపిన రేషన్ డీలర్లు



స్వర్ణసాగరం డోర్నకల్ మే 22

నూతన తహశీల్దార్ గా బాధ్యతలు చేపట్టిన ఇమ్మానియేల్,కు డోర్నకల్ రేషన్ డీలర్లు శుభాకాంక్షలు తెలిపారు.గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్స్ లక్ష్మణ్ నాయక్, మల్లం అనిల్, చేరెడ్డి వెంకట్ రెడ్డి, గుండ్రాల భాస్కర్ శరత్, వల్మా నాయక్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# శ్రీకాళహస్తి రూరల్ టిడిపి అధ్యక్షులుగా అక్షింతల.



స్వర్ణ సాగరం- శ్రీకాళహస్తి

శ్రీకాళహస్తి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా అక్షింతల కృష్ణ యాదవ్ నియమితులయ్యారు. శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి కృష్ణ యాదవ్ నియామకాన్ని ధ్రువీకరిస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా అక్షింతల కృష్ణ యాదవ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి తమ కుటుంబం అంకితభావంతో పని చేస్తోందని తెలిపారు. మాజీ మంత్రివర్యులు బొజ్జల గోపాలకృష్ణారెడ్డితో 47 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ ప్రయాణం చేసినట్లు వివరించారు. బొజ్జల గోపాలన్నను తొలి రాజకీయ గురువుగా భావించి ఆయన అడుగుజాడల్లో పార్టీకి సేవలందించామని అన్నారు. అనంతరం ఆయన కుమారుడు, ప్రస్తుత శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి తనపై గౌరవంతో గతంలో తిరుపతి పార్లమెంటు తెలుగుయువత అధ్యక్ష పదవి కేటాయించడం జరిగిందని తెలిపారు. యువ నాయకుడు బొజ్జల సుధీర్ రెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేసానని స్పష్టం చేశారు. నేడు రూరల్ మండలం అధ్యక్ష పదవిని నాకు అప్పగించినందుకు పార్టీకి అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని ప్రతిజ్ఞ చేశారు. మండలంలో ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యకర్తలందరిని సమన్వయ పరచుకుని నియోజకవర్గంలో శ్రీకాళహస్తి రూరల్ మండలాన్ని, పార్టీని అగ్ర భాగాన నిలపెట్టేందుకు కృషి చేస్తానని అక్షింతల తెలిపారు.

# ప్రగతి సంస్థ ఆధ్వర్యంలో మాడ్యూల్ స్పెషల్ కార్యక్రమం



స్వర్ణ సాగరం-ఏర్పేడు

ఏర్పేడు మండలం పాపనాయుడుపేట క్లస్టర్ చెన్నంపల్లి గ్రామం లోని తల్లిదండ్రులకు ప్రగతి సంస్థ ఆధ్వర్యంలో పేరెంట్స్ మాడ్యూల్ స్పెషల్ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రగతి మండల కోఆర్డినేటర్ సుభాష్ చంద్రయ్య మాట్లాడుతూ పిల్లల పెంపకం పై అవగాహన సదస్సు నిర్వహించి పిల్లలను బాధ్యతాయుతంగా పెంచాలని తల్లిదండ్రులకు తెలియజేశారు. పిల్లలకు తల్లిదండ్రులు మొదటి గురువులు వారి ప్రభావం పిల్లలపై ఎక్కువ పడుతుందని వీలైనంత ఎక్కువ సమయం తల్లిదండ్రులు పిల్లలతో గడపాలని వారికి మంచి మాటలు కథలు చెప్పాలని తెలియజేశారు తద్వారా మంచి లక్షణాలు అలవాడతాయన్నారు పిల్లలకు చెడు అలవాటులకు దగ్గర కాకుండా వారిని మంచి మార్గంలో పెట్టాలన్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ సరస్వతి, ప్రగతి కార్యకర్త సుమలత పాల్గొన్నారు.

# గిరిజన బాలుడి నిర్బంధం పై సత్యవేడు పోలీసులకు ఫిర్యాదు.

## డిఎస్పీ ఆధ్వర్యంలో ధర్యాప్తు

## గిరిజన బాలుడి మృతికి కారణమైన ముగ్గురు నిందితులు అరెస్ట్

సత్యవేడు స్వర్ణ సాగరం మే 22



గురువారం మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన డిఎస్పీ. సత్యవేడు పోలీసులకు గిరిజన బాలుడి నిర్భందం పై పిర్యాదు అందింది, ఫిర్యాదు ను నమోదు చేసిన పోలీసులు డిఎస్పీ పర్యవేక్షణలో ధర్యాప్తు చేపట్టి ముద్ధాయిలను అరెస్ట్ చేశారు.ఈ కేసు అంశమై గురువారం స్థానిక పోలీస్ స్టేషన్ లో డిఎస్పీ రవికుమార్ మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివరాలను వెల్లడించారు.డిఎస్పీ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.గూడూరు మండలం చవటపాళెంకు చెందిన యానాది అంకమ్మ, చెంచయ్య దంపతులకు చెంచుక్రిష్ణయ్య, రామలక్ష్మమ్మ, వెంకటేష్ అనే ముగ్గురు సంతానం. అంకమ్మ ఆమె కుటుంబ సభ్యులు అదే కులానికి చెందిన ప్రకాష్ అనే వ్యక్తితో సహజీవనం చేసుకుంటూ, దుత్తలూరు మండలం, తుర్కపల్లి లోని శివరామకృష్ణ పొలంలో నెలకూ 15 వేల వేతనానికి పనిచేసుకుంటూ ఉండేవారు.అంకమ్మ తల్లి దండ్రులు పశు కాపరులుగా ఉండటం, ముద్దాయితో పరిచయం ఏర్పడి, పనికి పిలవడం ,ఆ మేరకు వారు అక్కడ నుండి ఇక్కడ కు 15 వేలు అడ్వాన్స్ తీసుకుని 10 వేల జీతానికిసత్యవేడు మండలం ఎన్ ఆర్ అగ్రహారానికి చెందిన ముత్తు, ధనభాగ్యం వద్ధకు పనికి ఒప్పుకుని రావడం జరిగింది. అయితే అంకమ్మ, ప్రకాష్, ఆమె పిల్లలు ఒక సంవత్సరం పాటుగా ముత్తు వద్ధ పని చేశారు, వ్యవసాయ పనులు, బాతులు మేపడం వంటివి చేసేవారు, పని ఎక్కువుగా చేపిస్తున్నారు, జీతం పెంచండి అని అడిగునా ముత్తు వినిపించుకునే వాడు కాదు.అదే సమయంలో అంకమ్మ భర్త, చెంచయ్య మరణించడంతో అమె వారి స్వంత ఊరికి వెలుతుంది, కర్మక్రియలు కార్యక్రమాలు ముగిస్తుంది.అయితే నెలటూరు గ్రామానికి చెందిన సతీష్ అనే వ్యక్తి తన వద్ద అప్పు తీసుకున్న నగదు తిరిగి చెల్లించాలని నిలదీయగా, అప్పుడు ముత్తు అక్కడ పోయి 25 వేలు చెల్లించి అంకమ్మను తీసుకుని వచ్చి పనిలో పెట్టుకుంటాడు. కానీ కొంతకాలానికి అంకమ్మ స్వంత ఊరికి వెళ్ళిపోవాలని నిర్ణయించుకో గా 42 వేలు చెల్లించాల్సింది గా ముత్తు చెప్పడం జరుగుతుంది.

కొంచెం టైమ్ కావాలని అంకమ్మ అడుగగా , అప్పటి వరకు ఆమె చిన్న కుమారుడు వెంకటేష్ (9) వదిలి వెల్లవలసిందిగా చెపుతాడు, వారు అలానే వదిలి వెలుతారు. అయితే.ముత్తు, గిరిజన బాలుడైన వెంకటేష్ చేత కష్టతరమైన పనులు చేయించేవాడు. వెంకటేష్ రోజు తన తల్లి వద్ద ఏడ్చుకునే వాడు. అలా అలా అంకమ్మ నగదు రెడీ చేసుకునేలోపు 9 నెలలు గడిచిపోయాయి.డబ్బు రెడీ అయింది, తన కుమారుడు ను పంపండి అంటూ అంకమ్మ కోరగా , అందుకు ముత్తు కంచి దగ్గర ఉన్నాము మరోఇరవై రోజుల్లో బాతులు అమ్మేస్తాం అని చెప్పుకు రా సాగాడు. కొన్ని రోజులకి ఎటో వెళ్ళిపోయాడు మాకు తెలిదని చెప్పసాగారు.అనంతరం ముత్తు కంచి నుండి కరడిపుత్తూరు వద్ద యధావిదిగా బాతుకు మేపుతున్నాడు.ఓరోజు అంకమ్మ ,ముత్తు ఇంటి వద్ధకు వెళ్ళి గొడవ చేయగా ,ముత్తు భార్య ధనభాగ్యం, రాజశేఖర్ ఆమెపై తిరగబడి కులం పేరుతో దూషించారు.దీంతో ఏమి చేయాలో తెలియక ఈనెల 19 న అంకమ్మ తన కుమారుడి పరిస్థితిపై పోలీసులకు ఫిర్యాదు చేసింది.వెంటనే స్పందించిన పోలీసులు ముత్తు, ధనభాగ్యం, రాజశేఖర్ లపై అక్రమ నిర్భందం, బాండెడ్ లెబర్ చట్టం, చైల్డ్ లేబర్ చట్టం, జువైనెల్ జస్టిస్, ఎస్సీ, ఎస్టీ చట్టం క్రింద కేసు నమోదు చేశారు. పోలీసులు ముద్ధాయిలను అదుపులోకి తీసుకుని విచారణ చెపట్టగా పలు నిజాలు బయటకు వచ్చాయి.డిఎస్పీ పర్యవేక్షణలో రెండు పోలీసు బృందాలు కంచి వద్ధకు చేరుకుని ధర్యాప్త చేశారు.ముత్తు, వెంకటేష్ అనే గిరిజన బాలుడితో కలిసి బాతులు మేపుకుంటూ చెంగల్లట్టు జిల్లా కంచి సమీపంలో ని తిరునల్లూరు వద్ద కు చేరుకున్నారు.వెంకటేష్ (9) కు తీవ్ర అనారోగ్యం కావడంతో పుదుపాలెం జంక్షన్ లోని లింగా అస్పత్రిలో ఏప్రేల్ 11 న చూపించారు. అయినా ఆరోగ్యం సరికాకపోగా తీవ్ర అస్వస్థతకు గురికావడంతో ఏప్రెల్ 12 న అదే ఆస్పత్రిలో ముత్తు చేర్పించాడు. ఆదినమే ఆ బాలుడు మరణించడం జరిగింది, అందుకు సంబంధించి సిసి టీవిల పుటేజ్ ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

ఆపై అంకమ్మ కు తెలిస్తే పెద్ధ కేసు అవుతుందని భావించిన ముత్తు, భార్య ధనభాగ్యం, కుమారుడు రాజశేఖర్ కు కబురు అందించి ,వారి సాయంతో ఆ బాలుడిని పాలేరు నదిలో పూడ్చి వేయడం జరిగింది.కంచి సబ్ కలెక్టర్ ఆధ్వర్యంలో, కంచి తాలుకా మెజిస్ట్రేట్ రఫిక్ స్వీయ పర్యవేక్షణలో బాలుడి మృత దేహాన్ని వెలికి తీసి, శవ పంచనామా నిర్వహించి, కంచి మెడికల్ కాలేజీకి తరలించడం జరిగిందన్నారు.గిరిజన బాలుడి మృతికి కారణమైన ముత్తు, ధనభాగ్యం, రాజశేఖర్ లను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని డిఎస్పీ తెలిపారు.

# సైనిక పాఠశాలకు చెల్లూరు ప్రభుత్వ పాఠశాల విద్యార్థి ఎంపిక



స్వర్ణ సాగరం-ఏర్పేడు

మండల పరిషత్ ప్రాధమిక పాఠశాల, చెల్లూరుకు చెందిన మోడెం హేమ క్రిష్ణ సైనిక పాఠశాలకు 6వ తరగతి ప్రవేశానికి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శశి ప్రకాష్ తెలియజేశారు. ఎంపికైన విద్యార్థి దేశం గర్వించ దగ్గ సైనిక అధికారి కావాలని ఏర్పేడు మండల విద్యాశాఖాధికారులు ప్రేమలత, దయాకర్ ఆశీర్వదించారు, విద్యార్థికి మరియు అతనికి శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేశారు. ఈ విద్యార్థిని ప్రేరణగా తీసుకొని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు మరింతగా భవిష్యత్తులో మంచి ప్రభుత్వ అధికారులుగా రాణించాలని అభిలషించారు.

# రక్తకణాలు దానం చేసి ప్రాణాలు నిలబెట్టిన సెల్వరాజ్



## అభినందించిన ఆం.ప్ర. యంగ్ ఇండియన్ బ్లడ్ డొనర్స్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ పసేలి రాజేష్

వృత్తి రీత్యా రైల్వే ఏసీ మెకానిక్ అయిన రేణిగుంట కి చెందిన ఐ సెల్వరాజ్ స్విమ్స్ హాస్పిటల్ లో బ్లడ్ క్యాన్సర్ తో బాధపడుతున్న తొమ్మిది సంవత్సరముల సంధ్య అనే బాలికకు ఓ పాజిటివ్ ప్లేట్లెట్స్ దానం చేసి ప్రాణ దాత అయినారు. ఈ కార్యక్రమంలో యంగ్ ఇండియన్ బ్లడ్ డొనర్స్ క్లబ్ ఆంధ్రప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్ అయిన పసేలి రాజేష్ పాల్గొని సెల్వరాజ్ ను అభినందించారు. రాజేష్ మాట్లాడుతూ క్యాన్సర్ ట్రీట్మెంట్ తీసుకుంటున్న పేషెంట్లకు రక్త హీనత ఆధిక్యంగా ఉంటుందని దాని ఫలితంగా ప్లేట్లెట్ అనే రక్త కణాలు తగ్గుతూ ఉంటాయని, వాటిని భర్తీ చేయడానికి యువత ముందుకు వచ్చి రక్తదానం ప్లేట్లెట్ దానం చేయవలసిందిగా కోరడమైనది. ఈ కార్యక్రమంలో స్విమ్స్ బ్లడ్ బ్యాంక్ హెచ్వోడి డాక్టర్ కేవీ శ్రీధర్ బాబు, డాక్టర్ సురేష్ మరియు బ్లడ్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే జన్మదిన సందర్భంగా అన్నదాన కార్యక్రమం

## గుడిమల్లం ఆలయ మాజీ చైర్మన్ బత్తల గిరినాయుడు

స్వర్ణ సాగరం- ఏర్పేడు



శ్రీకాళహస్తి ఎమ్మెల్యే యువ నాయకులు శ్రీ బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఆలయ మాజీ చైర్మన్ బత్తల గిరినాయుడు , ఉదయం స్వామివారికి ఎమ్మెల్యే పేరుపైన అభిషేకం చేయించి మధ్యాహ్నం సుమారు 250 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించినారు ఈ అన్నదాన కార్యక్రమమునకు ఆలయ మాజీ చైర్మన్ తన సొంత నిధులను దేవాలయమునకు కట్టి అన్నదాన కార్యక్రమం జరిపినారు, ఈ కార్యక్రమంలో గుడిమల్లం గ్రామస్తులు, ఆలయ అర్చకులు, సిబ్బంది. మరియు కార్యనిర్వాహణాధికారి పాల్గొన్నారు

# కనిగిరిలో ప్రారంభమైన హనుమాన్ శోభ యాత్ర



## భారీ పోలీస్ బందోబస్తు

## కనిగిరి డీఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్

కనిగిరి స్వర్ణ సాగరం మే 22

కనిగిరి గార్ల పేట రోడ్డు లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నుండి హనుమాన్ శోభా యాత్ర ప్రారంభమై%శీ%ది. హనుమాన్ జయంతి సందర్భంగా భక్తులు శోభా యాత్ర ను నిర్వహిస్తున్నారు. ప్రతి సంవత్సరం హనుమాన్ జయంతి రోజున కొత్తూరు అభయంజనేయ స్వామి ఆలయం వరకు ర్యాలీ నిర్వహిస్తారు.ఈ యాత్రను కనిగిరి డీఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్ ఆధ్వర్యంలో భారీ పోలీస్ భందోబస్తూఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు.

# మైనారిటీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాలకు దరఖాస్తులు కోరిన మహబూబ్ బాషా



రేణిగుంట స్వర్ణ సాగరం మే 22

మైనార్టీ సంక్షేమానికి ప్రాధాన్యం తెలుగు దేశం అని పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా తెలిపారు. మైనారిటీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాలకు రేణిగుంట మైనార్టీ ప్రజలు దరఖాస్తు చేసుకోవాలని రేణిగుంట పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా మైనార్టీ ప్రజలను కోరారు. మే 25వ తేదీలోగా ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు చేసుకునే వారి వయోపరిమితి 21 సంవత్సరాల పైబడి 55 సంవత్సరాల లోపు వయసు కలిగి ఉండాలని అదేవిధంగా మైనారిటీ ధ్రువీకరణ సర్టిఫికెట్ కలిగి ఉండాలని, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఆదాయ ధ్రువీకరణ సర్టిఫికెట్ కూడా కలిగి ఉండాలని తెలిపారు. అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను కోరారు.

# బొజ్జల జన్మదినం సందర్భంగా అన్నదానం



స్వర్ణ సాగరం-శ్రీకాళహస్తి:

శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి జన్మదినం సందర్భంగా పట్టణంలోని 32వ వార్డులో ఆ వార్డు టీడీపీ ప్రధాన కార్యదర్శి షేక్ షఫీ, అధ్యక్షులు బి.రుకేష్ ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం చేశారు. పేదల పెన్నిధి, బొజ్జల ముద్దుల తనయుడు, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి జన్మదినం సందర్భంగా అన్నదానం చేయడం ఆనందంగా ఉందని షఫీ అన్నారు. భవిష్యత్తులో కూడా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషితా రెడ్డి, పట్టణ టిడిపి అధ్యక్షులు విజయ్ కుమార్, కంఠా రమేష్, షాకీర్ ఆలీ, కాలప్ప రెడ్డి, నాగరాజు, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రాలో మొదటి అమృత్ స్టేషన్ ప్రారంభం








## ప్రోటోకాల్ పాటించకుండా రైల్వే శాఖ మరియు కూటమి నాయకులు వైసిపి మున్సిపల్ చైర్మన్ కు అవమానం ఎదురు

## సభలో నుండి వెనదిరిగిన పురపాలక చైర్మన్ దాబ్బల శ్రీమంత్ రెడ్డి

## ప్రారంభం నాడే అంధకారంలో సూళ్లూరుపేట రైల్వే స్టేషన్


**స్వర్ణ సాగరం సూళ్లూరుపేట మే 22 :**

రైల్వే స్టేషన్‌లు అధునాతన హంగులు,సదుపాయాలతో స్టేషన్లను తీర్చిదిద్దుతున్నారు.ఈ మేరకు ఏపీలోని రైల్వే స్టేషన్‌ను ప్రధాని నరేంద్ర మోదీ మే 22న శ్రీహరికోట సతీష్ ధావన్ స్పేస్ సెంటర్‌కు ప్రధాన కేంద్రంగా ఉన్న సూళ్లూరుపేట రైల్వే స్టేషన్‌ను వర్చువల్ పద్ధతిలో ప్రారంభించారు.రోజుకు 8,043 మంది ప్రయాణికులు సూళ్లూరుపేట రైల్వే స్టేషన్ నుండి ప్రయాణిస్తుంటారు.రోజుకు రూ.3.29 లక్షల ఆదాయం వస్తోంది.ఈ స్టేషన్లో 620 చదరపు మీటర్ల విస్తీర్ణంలో పెద్ద హాలు,స్టేషన్ భవనం ముందు 800 చదరపు మీటర్ల స్థలంలో పాదచారులు నడిచేందుకు ఏర్పాట్లు చేశారు.1,200 చదరపు మీటర్లలో ప్లాట్ ఫాం పైకప్పులు ఏర్పాటు చేశారు.నడక దారి వంతెనలను కలుపుతూ లిఫ్టులు ఏర్పాటు చేశారు.బోగీల వివరాలు,రైళ్ల రాకపోకల వివరాలను ప్యాసింజర్ ఇన్ఫర్మేషన్ డిస్‌ప్లే సిస్టమ్ ఏర్పాటు చేశారు.3,000 చదరపు మీటర్లలో ప్లాట్‌ఫారాలను బాగు చేసియారు.ఈ పనుల నిమిత్తం రూ.12.77 కోట్లు ఖర్చు చేశారు.ఈ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన కేంద్రమంత్రి ప్రేమసాని చంద్రశేఖర్ హాజరయ్యారు అనంతరం ఆయన గురువారం మే 22 ప్రారంభోత్సవాన్ని జాతీయ జెండాను రైల్వే స్టేషన్ ఎదుట ఎగురవేసి ప్రారంభించారు.దీన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభాలోని వేదిక పై ప్రసంగించిన పెమ్మసాని చంద్రశేఖర్ గత కాంగ్రెస్ ప్రభుత్వంలో రైల్వేకు బడ్జెట్ కేటాయించింది లేదని ప్రస్తుత ఎన్డీఏ ప్రభుత్వంలో అత్యధిక నిధులు కేటాయించి అమృత్ స్టేషన్ పథకం ద్వారా భారతదేశంలో 102 రైల్వే స్టేషన్లను పునరాభివృద్ధి చేయబడ్డాయని తెలిపారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముందుచూపుతో ఎన్డీఏ ప్రభుత్వంతో జతకట్టి రాష్ట్రాన్ని డబుల్ ఇంజన్ స్పీడ్ తో ముందుకు వెళుతుందని తెలిపారు.గత వైసిపి ప్రభుత్వం హయాంలో రాష్ట్రం అభివృద్ధి జరగకపోగా 20 సంవత్సరాలు వెనక్కి వెళ్లిందని ఆయన విమర్శించారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో అమరావతి,పోలవరం, పూర్తిచేసేందుకు అహర్నిశలుగ కృషి చేస్తున్నారని,వైసిపి నాయకులు చెప్పే అసత్య ప్రచారాలను నమ్మవద్దని,కూటమి ప్రభుత్వం 20 ఏళ్లు అధికారంలో ఉంటే రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని తెలిపారు.స్థానిక ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ మాట్లాడుతూ రాష్ట్రం కూటమి ప్రభుత్వ సారాధ్యంతోనే అభివృద్ధి సాధ్యమని తెలిప్యారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర జనరల్ సెక్రెటరీ,మాజీ ఎమ్మెల్సీ వాకటి నారాయణరెడ్డి,మాజీ ఎంపీ,మాజీ ఎమ్మెల్యే నెలవల సుబ్రహ్మణ్యం,సూళ్లూరుపేట జనసేన పార్టీ ఇంచార్జ్ ఉయ్యాల ప్రవీణ్ మరియు ఓటమి ప్రభుత్వ నాయకులు,రైల్వే అధికారులు పాల్గొన్నారు.



**మున్సిపల్ చైర్మన్ కి ఘోర అవమానం**

సూళ్లూరుపేట రైల్వే స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో చేదు అనుభవం ఎదుర్కొన్న మున్సిపల్ చైర్మన్ దబ్బల శ్రీమంత్ రెడ్డి రైల్వే శాఖ పట్టణ ప్రథమ పౌరుడిని స్టేజి పై ఆహ్వానించకుండా అగౌరవం చూపిన విధానంపై స్థానికులు ఆగ్రహం.ఈ ఘటనపై మనస్థాపం చెంది కార్యక్రమం మధ్యలోనే వెనుతిరిగిన పురపాలక శాఖ చైర్మన్ మెన్ దాబ్బల శ్రీమంత్ రెడ్డి రైల్వే శాఖ వ్యవహరించిన తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన చైర్మన్ శ్రీమంత్ రెడ్డి



**ప్రారంభంలో రోజే రైల్వే స్టేషన్లో అంధకారం**

ప్రధాని మోదీ చేతుల మీదుగా అట్టహాసంగా ప్రారంభమైన సూళ్లూరుపేట రైల్వే స్టేషన్ అదే రోజున అంధకారంలోకి వెళ్లిపోయింది. స్టేషన్లో విద్యుత్ లేకపోవడం చూసి ప్రయాణికులు ఆశ్చర్యానికి గురయ్యారు ప్రయాణికుల సౌకర్యార్థం స్టేషన్ ను అభివృద్ధి చేసినట్టు చెప్పిన వెంటనే ఇలాంటివి జరగడం ఏమిటని వారు ప్రశ్నిస్తున్నారు,లైటింగ్ సౌకర్యం లేకుండా చీకట్లో స్టేషన్ ను వదిలేయడాన్ని వారు తప్పుబడుతున్నారు.






# ఘనంగా బొజ్జల జన్మదిన వేడుకలు




## ఊరూరా సేవా కార్యక్రమాలు

**స్వర్ణ సాగరం-శ్రీకాళహస్తి**

శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం శ్రీకాళహస్తి నియోజకవర్గం వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున కేక్ లు కటింగ్ చేసి స్వీట్లు పంచి పెట్టారు. సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. బొజ్జల నివాసంలో అశేషంగా తరలి వచ్చిన అభిమానుల సమక్షంలో సుధీర్ రెడ్డి భారీ కేక్ కట్ చేశారు. పలువురు ప్రముఖులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కుటుంబ సమేతంగా బొజ్జల ముక్కంటీశు ని దర్శించుకున్నారు. బొజ్జలకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన వారిలో గాలి చలపతి నాయుడు, విజయ్ కుమార్ నాయుడు, చెంచయ్య నాయుడు, మునిరాజా నాయుడు, డాక్టర్ ఉమేష్ రావు తదితరులు పాల్గొన్నారు.

# బొజ్జల జన్మదినం సందర్భంగా అన్నదానం

**-శ్రీకాళహస్తి:**



శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి జన్మదినం సందర్భంగా పట్టణంలోని రాజీవ్ నగర్ లో టిడిపి నాయకులు సురేష్ ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం చేశారు. పేదల పెన్నిధి, బొజ్జల ముద్దుల తనయుడు, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి జన్మదినం సందర్భంగా అన్నదానం చేయడం ఆనందంగా ఉందని సురేష్ అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీకాళహస్తి పట్టణ టిడిపి అధ్యక్షులు విజయ్ కుమార్ అజరయ్యారు అనంతరం ఆయన చేతుల మీదుగా పేదలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సురేష్ ని స్ఫూర్తిగా తీసుకొని మన ప్రియతమ నాయకుడు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి బర్త్ డే కు నిరుపేదలకు అన్నదానం చేయాలన్నారు. అన్ని దానాల కన్నా అన్నదానమే మిన్న అన్నారు. సురేష్ మాట్లాడుతూ..భవిష్యత్తులో కూడా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు.

# బొజ్జల సుధీర్ రెడ్డి జన్మదిన పురస్కరించుకొని ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలుకు

**స్వర్ణ సాగరం-శ్రీకాళహస్తి**



శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి జన్మదినం, హనుమాన్ జయంతిని పురస్కరించుకుని గురువారం తొట్టంబేడు మండలం రాంబట్లపల్లె వద్ద కొలువుదీరిన అభయ ఆంజనేయస్వామి, చోడవరం వద్ద వెలసిన వీర హనుమాన్ కు తెలుగుదేశం పార్టీ మండల బీసీ సెల్ అధ్యక్షులు సురేంద్రయాదవ్, మాజీ సర్పంచ్ ఎర్రయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ రెండు చోట్ల ఆంజనేయ స్వామికి వివిధ రకాల అభిషేకాలు నిర్వహించారు. ధూప దీప నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరపుకోవాలని, ఆయన ఆరోగ్యంగా ఉండాలని వారు ఆకాంక్షించారు. ఇక ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని హనుమాన్ ను వేడుకున్నారు. అనంతరం గ్రామస్తులకు ప్రసాదం పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తి రెవెన్యూలో మళ్లీ మొదలైన అవినీతి తంతు

## మామూళ్ళు ఇచ్చిన ఫైల్లు ముందుకు ..ముడుపులు ఇవ్వను ఫైల్లు వెనుకకు

**స్వర్ణ సాగరం -శ్రీకాళహస్తి**




శ్రీకాళహస్తి రెవెన్యూ కార్యాలయంలో తాహసిల్దార్ ఎప్పటికప్పుడు ఫైళ్ళను సమీక్షిస్తూ ఉన్నప్పటికీ ఆ ఇద్దరు అధికారులు మాత్రం బాధితులను వాళ్ల చుట్టూ తిప్పించుకుంటున్నారు. ఇందులో ఓ అధికారి భారీ అవినీతి చేసి దీర్ఘ కాలిక సెలవులు పెట్టి పలు కేసులను ఎదుర్కొంటూ మరల విధులను చేతబట్టి భారీ అవినీతి లావాదేవీలు చేస్తున్నానాన్న ఆరోపణలు బలంగా మండలంలో వినిపిస్తున్నాయి.మామూళ్ల ఇవ్వని ఫైల్లు ఏకంగా కనిపించడం లేదని తాపీగా సెలవిస్తున్నారు.మరి బాధితులు రెవెన్యూ అధికారులు చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగి వీఆర్వోలు, ఆర్ఐలు, సర్వేయర్ల అందరి దగ్గర రిపోర్టులు రాసుకొని తాసిల్దార్ కార్యాలయానికి వస్తే ఏకంగా ఫైల్లు కనిపించడం లేదని చెప్పడంతో బాధితులు లబోదిబో మంటున్నారు. ఇకనైనా ఉన్నత స్థాయి అధికారులు ఈ అవినీతి అధికారులపై కఠిన చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# ఏపీఎస్ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తా గౌరవ అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు





స్వర్ణ సాగరం- శ్రీకాళహస్తి

శ్రీకాళహస్తి ఏపీఎస్ఆర్టీసీ డిపో ఏపీఎస్ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ డిపో కార్యదర్శి పీఎస్ కుమార్ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం జిల్లా అధ్యక్షులు జిఆర్ చంద్ర అధ్యక్షతన జరిగింది ఈ సర్వసభ్య సమావేశంకి ముఖ్యఅతిథిగా శ్రీకాళహస్తి ఎంప్లాయిస్ యూనియన్ గౌర అధ్యక్షులు,దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మరియు రాష్ట్ర అధ్యక్షులు పలిశెట్టి దామోదరం జోనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్, జిల్లా గౌరవ అధ్యక్షులు తాండయం సత్యనారాయణ పాల్గొన్నారు. అనంతరం వివిధ యూనియన్ నుండి సుమారు 20 మంది ఎంప్లాయిస్ యూనియన్ కుటుంబంలో ఘన స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా ఏపీఎస్ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ గౌర అధ్యక్షులు అంజురు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ వివిధ యూనియన్ నుండి సుమారు 20 మంది ఎంప్లాయిస్ యూనియన్ కుటుంబంలో వచ్చినందుకు చాలా సంతోషకరంగా ఉందని తెలియజేశారు. ఎప్పుడు కూడా ఒక కార్మిక సంస్థ నిలబడాలి అంటే ఒకటి రెండు సంవత్సరాల కూడా నిలబడి నా కూడా ఆ సంస్థ కొనసాగాలంటే కూడా చాలా కష్టదాయకంగా ఉంటుందని తెలియజేశారు. ఒక కార్మిక సంఘం సుమారు 75 సంవత్సరాలుగా కొనసాగుతుంది అంటే ఆ యొక్క కార్మికుల నిబద్ధత ఆ కార్మికుల నిజాయితీ ఆ కార్మికులు ఉండేది నిస్వార్థం అంటారు. అదేవిధంగా ఈ ఎంప్లాయిస్ యూనియన్ కు గత ఐదు సంవత్సరాలలో అనేక రకాలు ఇబ్బందులు వచ్చాయి ఈ శ్రీకాళహస్తిలో ఏపీఎస్ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఉండి ఉద్యోగం చేసే దానికి కూడా భయపడి పరిస్థితి ఏర్పడింది అటువంటి పరిస్థితుల కూడా ఉద్యోగం అయినా వదులుకుంటాము కానీ ఎంప్లాయిస్ యూనియన్ ని వదులుకోమని. కార్మికులకు కోసం నిరంతరం కృషి చేశారు తెలియజేశారు. అటువంటి నిబద్ధత కలిగిన నాయకత్వం కలిగినది ఈ ఎంప్లాయిస్ యూనియన్ అని తెలియజేశారు. ఈ యొక్క 200 మంది ఎంప్లాయిస్ యూనియన్ సభ్యులు ప్రతి ఒక్కరు కష్టపడి సభ్యత్వాన్ని పెంచాల్సిందిగా కోరారు. ఏపీఎస్ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ కార్మిక సభ్యులందరూ కూడా ఎటువంటి కష్టం వచ్చినా ముందుండి వాళ్ల సమస్యలు అన్నింటి కూడా తీర్చి విధంగా చర్యలు తీసుకుంటానని తెలియజేశారు. రాబోయే 2026 ఎన్నికలలో ఎంప్లాయిస్ యూనియన్ ఘన విజయంతో సాధించే విధంగా ప్రతి ఒక్క కార్మికులు కృషి చేయాలని తెలియజేశారు.

ఆర్టీసి ఇ.యు రాష్ట్ర అధ్యక్షులు పలిశెట్టి దామోదరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులతో పాటు ఏపిపిటిడి (ఆర్టీసి ) ఉద్యోగులకు రావల్సిన బకాయిలలో గత ప్రభుత్వం హయాం నుండి పెండింగు ఉన్న బకాయిలు 11 వ పి.ఆర్.సి సంబందించి 24 నెలలు అరియర్స్, నాలుగు డి.ఏ లు అందుకు సంబందించిన అరియర్స్ సరండర్ లీవులు, లీవ్ ఎన్ క్యాష్ డబ్బులలో వేల కోట్లు రూపాయలలో ఏ ఒక్క బకాయి కూడా సర్వీసులో ఉన్న ఉద్యోగులకు గాని, రిటైర్డు అవుతున్న ఉద్యోగులకు కూడా ఈ బకాయిలు చెల్లింపులు జరగడంలేదు. అందువలన ఉద్యోగులు తీవ్ర మైన అసంతృప్తికి గురి అవుతున్న విషయాన్ని ప్రభుత్వం గుర్తించి ప్రభుత్వ ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలను దశలవారిగా చెల్లింపులు చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఏపిపిటిడి (ఆర్టీసీ) ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు జనరల్ పలిశెట్టి దామోదరరావు డిమాండ్ చేసారు.అంతే కాకుండా గత ప్రభుత్వం 11 పి.ఆర్.సి ద్వారా చెల్లించాల్సిన 24 నెలలు పెండింగు బకాయిలు అలాగే ఉండగా ఈ ప్రభుత్వం ఏర్పడి కూడా ఏడాది కావస్తున్న సరే 2023 జూన్ నుండి రావల్సిన 12 వ పి.ఆర్.సికి సంబందించి ఇంకా కమీషన్ ను నియమించలేదు, ఎన్నికల ముందు ఉద్యోగులకు ఇచ్చిన హామీ మేరకు ఐ.ఆర్ ప్రకటించక పోవడంతో ఉద్యోగులు కోరుకున్న కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిందన్న ఆనందం ఉద్యోగులలో ఆవిరై పోతున్నదని పలిశెట్టి దామోదరరావు ఆవేదన వ్యక్తం చేసారు.

ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకుడు జిల్లా వైస్ ప్రెసిడెంట్ కేసిరెడ్డి,జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ నరసింహులు , ఏపీ జి ఏ సి అమరావతి సభ్యులు గురవమ్మరి రాష్ట్ర అదనపు కార్యదర్శి మురగమ్మ,జిల్లా వర్లింగ్ ప్రెసిడెంట్ సుబ్రమణ్యం, సిసిఎస్ ఢిల్లీకేట్ మధవాచారి, అశోక్,కుప్పయ్య,అంగ మూర్తి,పట్టాభి, సుబ్బయ్య, సునీల్, సిబిఎస్ బాబు, ఈశ్వరయ్య,సిసి రావు,నరసింహులు,కె సి రెడ్డి, ఎన్ ఎం రత్నం, కుప్పయ్య,టిఎల్ మూర్తి, గురవమ్మ, బి జె లక్ష్మి, నిర్మల, సరస్వతి, స్వర్ణలత, ఉష, భవాని, నిర్మల, రామకృష్ణ, రమేష్, వైకె మోహన్, ఎం ఎం బాబు, గాంధీ, ముని రామయ్య, నాగరాజు, గిరి, కెసి మోహన్, సునీల్, రామకృష్ణ మరియు మహిళ నాయకుడు తదితరులు పాల్గొన్నారు.

# 24న ఇంటర్ ప్రవేశాలకు కౌన్సిలింగ్

స్వర్ణ సాగరం -శ్రీకాళహస్తి

పట్టణంలోని తెలుగు గంగ కాలనీలో ఉన్న ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ అప్ గ్రేడెడ్ జూనియర్ గురుకుల కళాశాలలో జూనియర్ ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఈ నెల 24వ తేదీన కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ దామోదర నాయుడు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మెరిట్ ప్రకారం ఎంపికైన విద్యార్థుల తల్లిదండ్రుల మొబైల్ ఫోన్లకు మెస్సేజ్ వస్తుందని పేర్కొన్నారు. వివరాలకు సెల్: 9440204745, 9703220780 నంబర్లను సంప్రదించాలని కోరారు.

# హనుమాన్ శోభా యాత్రను ప్రారంభించిన ఎమ్మెల్యే ఉగ్ర నరసింహ రెడ్డి



కనిగిరి స్వర్ణ సాగరం మే 22

కనిగిరి పట్టణంలో భజరంగా దళ్ ఆధ్వర్యంలో హనుమాన్ శోభా యాత్ర ఘనంగా నిర్వహించ్చారు.హనుమాన్ శోభా యాత్రను ఎమ్మెల్యే ఉగ్ర నరసింహ రెడ్డి ప్రారంభించ్చారు.అభయంజనేయ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్బంగా కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహ రెడ్డి మాట్లాడుతూ హనుమంతుడు అంటే ప్రేమ అని భయం లేకుండా చేసేవాడని అన్నారు.ఆ దేవ దేవుని ఆశీర్వాదములు కనిగిరి ప్రజలందరి పై ఉండాలని ఆ భగవంతుడుని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# రాష్ట్రంలో 12 ఇంటర్మీడియట్ గురుకులాలు ఏత్తివేయాలనే నిర్ణయం వెనక్కి తీసుకోవాలి: ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కేవై ప్రణయ్

శంషాబాద్ మే 22

రాష్ట్రంలో సాంఘీక సంక్షేమ శాఖ పరిధిలో 12 గురుకుల ఇంటర్మీడియట్ కళాశాలలు ఏత్తివేయాలనే నిర్ణయం తక్షణమే వెనక్కి తీసుకొవాలని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) డిమాండ్ చేస్తోంది.రాష్ట్రంలో గురుకులాలు ద్వారా పేద వర్గాలకు ప్రధానంగా అణాగారిన విద్యార్థులకు ఇంటర్ విద్య అందుతోంది. నేడు కార్పోరేట్ కళాశాలలు లక్షల రూపాయల ఫీజులు వసూళ్లు చేస్తున్న నేపథ్యంలో ఈ గురుకులాలలో చదువుతున్న విద్యార్థులకు ఆసరాగా ఉన్నాయి. వాటిని ఇప్పుడు ఏత్తివేయడం ద్వారా పేద విద్యార్థులకు చదువు దూరం అవుతుంది.ఈ నిర్ణయం ప్రభుత్వం తక్షణమే వెనక్కి తీసుకోని ఈ గురుకులాలను కోనసాగించాలి. పేద విద్యార్థులకు ఆసరాగా ఉన్న విద్యాసంస్థలను అభివృద్ధి చేసి మరింత మందికి అడ్మిషన్లు ఇచ్చి చదువు అందేలా చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తోంది. తక్షణమే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని తెలిపారు కార్యక్రమంలో కె.అనిల్, తరుణ్ పాల్గొన్నారు .

# మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ను సన్మానించిన నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ ఉయ్యాల ప్రవీణ్





నాయుడుపేట.

కేంద్ర గ్రామీణాభివృద్ధి కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ను సూళ్లూరుపేట నియోజకవర్గంజనసేన పార్టీకి ఇంచార్జ్ ఉయ్యాల ప్రవీణ్ ఘనంగా సన్మానించారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వర్చువల్ గా దేశవ్యాప్తంగా జరుగుతున్న అమృత్ భారత్ స్టేషన్ ప్రారంభోత్సవం కార్యక్రమంలో భాగంగా ఆధునీకరించిన ఆంధ్రప్రదేశ్ లోని సూళ్లూరుపేట రైల్వే స్టేషన్ ను గురువారం కేంద్ర గ్రామీణ అభివృద్ధి,కమ్యూనికేషన్ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ సూళ్లూరుపేట ఎమ్మెల్యే డా.నెలవల విజయశ్రీ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్ర సహాయ మంత్రిని ఉయ్యాల ప్రవీణ్ మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ కు శాలువా కప్పి, పుష్ప గుచ్చం అందజేసి శుభాకాంక్షలు

# మినీ మహానాడు విజయోత్సవ సన్మానం.

**నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ 786 ని శాలువాలతో సన్మానించి అభినందనలు తెలిపిన టిడిపి నేతలు.**

**నాయుడుపేట పట్టణంలో మొట్టమొదటిసారిగా మినీ మహానాడు విజయవంతం కావడంతో ఆనందం వ్యక్తం చేసిన టిడిపి శ్రేణులు.**

**మినీ మహానాడు బైక్ ర్యాలీ లో. సభ లో అధిక సంఖ్యలో పాల్గొన్న టిడిపి కార్యకర్తలు నాయకులు.**

**మినీ మహానాడు విజయవంతం కావడానికి కృషిచేసిన మున్సిపల్ వైస్ చైర్మన్ 786 కి అగ్ర నేతల ప్రశంసలు.**

**పార్టీ కార్యక్రమం ఏదైనా దిగ్విజయంగా చేయగలిగిన నాయకుడు ప్రజా అభిమాని 786 రఫీ అని టిడిపి నాయకులు భీమా వ్యక్తం.**

, నాయుడుపేట.

తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గం లోని నాయుడుపేట పట్టణ పరిధిలో బుధవారం జరిగిన మినీ మహానాడు కార్యక్రమం విజయవంతం కావడంతో తెలుగుదేశం పార్టీ నాయకులు 786 రఫీ నీ శాలువాతో సత్కరించి అభినందించారు. నాయుడుపేట పట్టణంలోని ఆయన నివాసంలో గురువారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ

నాయుడుపేట లో మొదటిసారిగా జరిగిన మినీ మహానాడు కార్యక్రమాన్ని ముందుండి విజయవంతనికి తోడ్పడినందుకు మిమ్మల్ని అభినందనలు తెలియజేయడం సంతోషకరమని తెలుగుదేశం పార్టీ నాయకులు



తెలియజేశారు. నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలో పార్టీలకు అతీతంగా అందరి మన్ననలు పొందుతూ ఏ కార్యక్రమాన్ని అయినా పక్షపాతం లేకుండా కుల మతాలకు తావు లేకుండా మంచి పేరు పొందగలిగిన వ్యక్తివి టిడిపి పార్టీకి ముందు ముందు మీ యొక్క అలుపులేని సేవలను అందించ గలరని పార్టీ బలోపేతా నికి శక్తివంతన లేకుండా కృషి చేయగలరని మేము భావిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ 786 రఫీ మాట్లాడుతూ పార్టీ ఆశయాలను మా పెద్దాయన నిలవల సుబ్రహ్మణ్యం. ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ. ప్రముఖ పారిశ్రామికవేత్త కొండేపాటి గంగా ప్రసాద్. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు. మాజీ ఏఎంసీ చైర్మన్ శిరసనం బేటి విజయభాస్కర్ రెడ్డి. టిడిపి సీనియర్ నాయకుల ఆదేశాల అనుగుణంగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట గ్రామ దేవత శ్రీ శ్రీ శ్రీ పోలేరమ్మ ఆలయ కమిటీ చైర్మన్ నాన బాల సుబ్బారావు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జిల్లా కార్యదర్శి బెరదవాడ నారాయణ. రవి ముస్లిం మైనారిటీ నాయకుడు షేక్ నసీం . మాజీ కౌన్సిలర్ షేక్ ఖాదర్బాషా. షేక్ మస్తాన్ సాహెబ్. షేక్ సుభహాన్ తదితరులు పాల్గొన్నారు



# యూనియన్ బ్యాంక్ వ్యవసాయ రుణ మేళా,

గూడూరు,, , మే 22,

స్థానిక వెలుగు కార్యాలయంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ ఆఫీస్ నెల్లూరు వారి ఆధ్వర్యంలో రుణ మేళానిర్వహించారు.ఈసందర్భంగా గూడూరు నియోజకవర్గంలోని గూడూరు 1యూనియన్ బ్యాంక్ అదిర్యంలో రవి బ్యాంక్ మేనేజర్ అజర్యంలో జరిగింది మరియు

గూడూరు 2, చిల్లకూరు, కోట,వాకాడు, మండలలో గల ఆయా బాంక్ ల పరిధిలో లబ్దిదారుల ఆర్థికఅభివృధి లక్ష్యంగా రుణమేల నిర్వహించడం జరిగిందని గూడూరు 1 యూనియన్ బ్యాంక్ మేనేజర్ రవి పేర్కొన్నారు. పొదుపు సంఘాలలోని సబ్యులకు స్వయం ఉపాధి కొరకు రుణాలు మంజూరి చేసారు మరియు డైరీఫాం వ్యవసాయ రాయితీ



రుణాలు, పాడి పరిశ్రమ రుణాలు 2,వీలర్ 4,వీలర్ రుణాలు తదుపరి రుణాలు మంజూరి చేయడం జరిగింది తదితర రుణాలు కలిపి సుమారు 2కోట్లు రుణాలు మంజూరు చేయడం జరిగిందన్నారు.ఈకార్యక్రమంలో ఏఎల్పీ హెడ్ ఉదయ్, రవితేజ, బ్రాంచ్ మేనేజర్ లు సందీప్, రవి, సుధాకర్, అనుదీప్, రమారెడ్డి, సుబ్రహ్మణ్యం వెలుగు సీసీ దశయ్య,వెలుగు వివోలు యూనియన్ బ్యాంక్ కస్టమర్లను తదితరులు పాల్గొన్నారు.

# ఇక మొదలెడదామా.. 'ఉస్తాద్ భగత్‌సింగ్' అప్‌డేట్..

ఇంటర్నెట్‌డెస్క్: పవన్ కల్యాణ్ అభిమానులు ఎదురుచూస్తున్న సినిమాల్లో 'ఉస్తాద్ భగత్‌సింగ్' ఒకటి. హరీశ్ శంకర్ దర్శకత్వంలో రానున్న ఈ సినిమా అప్‌డేట్స్ కోసం అభిమానులు ఎన్నో రోజులుగా ఆసక్తి కనబరుస్తున్నారు. తాజాగా వారికి గుడ్‌న్యూస్ చెప్పింది టీమ్. త్వరలోనే దీని షూటింగ్ పునఃప్రారంభం కానున్నట్లు తెలిపింది. "పవన్‌కు సంబంధించిన బెస్ట్ పాత్రను సెలబ్రేట్ చేసుకోవడానికి సిద్ధం కండి. ఉస్తాద్ భగత్‌సింగ్' చాలా సంవత్సరాలు గుర్తుండిపోయే చిత్రం. త్వరలోనే కొత్త షెడ్యూల్ ప్రారంభం కానుంది. మరిన్ని అప్‌డేట్స్ కోసం వేచి ఉండండి" అంటూ పోస్టర్ విడుదల చేసింది. పవన్ కల్యాణ్‌కు సంబంధించిన సన్నివేశాలు చిత్రీకరించనున్నట్లు అర్థం వచ్చేలా ఆ పోస్టర్‌ను డిజైన్ చేశారు. దీన్ని షేర్ చేసిన హరీశ్ శంకర్.. 'ఇక మొదలెడదాం..' అని క్యాప్షన్ పెట్టారు. పవన్‌కల్యాణ్ రాజకీయాల్లో బిజీగా ఉండడంతో కొన్ని నెలలు సినిమా షూటింగ్‌లకు విరామం ఇచ్చారు. ఇటీవలే తిరిగి షూటింగ్‌లలో పాల్గొంటున్నారు. ఈ క్రమంలోనే తాజాగా 'హరిహర వీరమల్లు'ను పూర్తి చేశారు. ఇప్పుడు 'ఉస్తాద్ భగత్‌సింగ్' సెట్స్‌లో అడుగుపెట్టనున్నారు. దీంతో ఆయన అభిమానులు సంబర పడుతున్నారు. 'గబ్బర్‌సింగ్' తర్వాత పవన్ కల్యాణ్ – హరీశ్ శంకర్ కాంబోలో రూపొందుతోన్న ఈ చిత్రంపై ప్రేక్షకులు భారీ అంచనాలు పెట్టుకున్నారు. ఇందులో పవన్ కల్యాణ్ పోలీస్ పాత్రలో కనిపించనున్నారు. ఆయన సరసన శ్రీలీల నటిస్తున్నారు. దేవీశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు.





# జాన్వీని విపరీతంగా ట్రోల్ చేశారు కానీ..: దర్శకుడు వ్యాఖ్యలు

జాన్వీ కపూర్ ఇషాన్ ఖట్టర్ ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా 'హోమ్‌బౌండ్' నీరజ్ ఘయ్యాన్ దర్శకత్వంలో ఇది రూపుదిద్దుకుంది. ఈ చిత్రాన్ని ఉద్దేశించి తాజాగా దర్శకుడు నీరజ్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. జాన్వీకపూర్ ఇప్పటివరకు ఎన్నో విమర్శలు ఎదుర్కొన్నారని ఆయన అన్నారు. సినిమా విడుదలయ్యాక ఆమెకు ఎంతో గుర్తింపు వస్తుందన్నారు. సినిమా కోసం ఆమె ఎంతో కష్టపడిందని చెప్పారు. "జాన్వీకపూర్ ఇప్పటివరకూ ఎన్నో విమర్శలు ఎదుర్కొన్నారు. ఆమె నటనను ఉద్దేశించి చాలామంది ట్రోల్స్ చేశారు. కానీ, ఈ సినిమా విడుదలయ్యాక ప్రేక్షకులు ఆమెను ఎంతగానో ప్రశంసిస్తారు. ఆమెలోని నిజమైన నటిని గుర్తిస్తారు. ఆమె సామర్థ్యాన్ని తెలుసుకుంటారు" అని నీరజ్ తెలిపారు. "ఈ సినిమా కోసం జాన్వీకపూర్‌ను ఎంచుకోవాలని ముందునుంచే అనుకున్నాను. ఆమెకు కథ చెప్పగానే ఎంతో నచ్చేసింది. మా టీమ్‌లో భాగమయ్యేందుకు అంగీకరించింది. అయితే, ఇదొక సీరియస్ స్టోరీ. సామాజిక–రాజకీయ నేపథ్యంలో రూపొందిన ఈ కథపై మరింత పట్టు రావడం కోసం అంబేద్కర్ రచించిన 'ది యానిహిలేషన్ ఆఫ్ కాస్ట్' పుస్తకాన్ని ఆమెకు అందించాను. కథను పూర్తిగా అర్థం చేసుకున్న ఆమె పాత్రలో ఒదిగిపోయింది" అని ఆయన వెల్లడించారు. ఇదే ఇంటర్వ్యూలో పాల్గొన్న చిత్ర నిర్మాత కరణ్ జోహార్ (%ఖుతీఖఅ జీశీష్టుతీ%) జాన్వీకపూర్ కెరీర్ గురించి మాట్లాడారు. ఆమె ఎదుగుదల చూస్తుంటే తనకు ఒక థెరపీలా ఉందని వెల్లడించారు. జాన్వీకపూర్, ఇషాన్ కలిసి నటించిన రెండో చిత్రమిది. వీరిద్దరి కాంబోలో వచ్చిన తొలి చిత్రం 'ధడక్'. 'హోమ్‌బౌండ్' విషయానికి వస్తే.. సామాజిక – రాజకీయ నేపథ్యంలో ఈ సినిమా సిద్ధమైంది. ఓ మారుమూల గ్రామానికి చెందిన ఇద్దరు స్నేహితులు.. సమాజంలో గౌరవ మర్యాదలను పొందడం కోసం పోలీసు ఉద్యోగాన్ని సాధించాలనుకుంటారు. ఈక్రమంలోనే వారికి ఎన్నో ఇబ్బందులు ఎదురవుతాయి. సమస్యల వల్ల వారి మధ్య అనుబంధం దెబ్బతింటుంది. చివరకు వారు అనుకున్న లక్ష్యాన్ని సాధించగలిగారా? లేదా? అనేది ఈ సినిమా కథ. ఈ చిత్రాన్ని కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రదర్శించగా.. 9 నిమిషాల పాటు స్టాండింగ్ ఒవేషన్ దక్కించుకుంది.

# ఆంటీ పాత్రలు చేయడంలో తప్పేముంది?

**'డబ్బా రోల్స్' వివాదంపై స్పందించిన సిమ్రాన్**



కోలీవుడ్ స్టార్ హీరోయిన్ సిమ్రాన్ ఇటీవల చేసిన 'డబ్బా రోల్స్' వ్యాఖ్యలు సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారిన విషయం తెలిసిందే. దీనిపై తాజాగా ఆమె మరోసారి స్పందించారు. తాను ఏ నటిని ఉద్దేశించి ఆ వ్యాఖ్యలు చేయలేదని.. కానీ తనతో ఒక నటి చేసిన వ్యాఖ్యలు తనను బాధించాయని సిమ్రాన్ తెలిపారు. ఒక అవార్డు వేడుకలో సిమ్రాన్ మాట్లాడుతూ, తాను ఇటీవల ఒక సినిమా చూసి తన సహనటికి మెసేజ్ చేశానని, అందులో ఆమె నటన బాగుందని మెచ్చుకుంటూ మెసేజ్ పంపించానని చెప్పారు. అయితే దానికి ఆ నటి, "ఆంటీ రోల్స్ చేయడం కంటే ఇది ఎంతో బెటర్" అని సమాధానం ఇచ్చిందని సిమ్రాన్ తెలిపారు. ఈ మాటలు తనను బాధించాయని, పనికిమాలిన 'డబ్బా రోల్స్'లో నటించడం కంటే ఆంటీ లేదా 25 ఏళ్ల కూతురికి తల్లి పాత్రలు చేయడం ఎంతో బెటర్ అని సిమ్రాన్ వ్యాఖ్యానించారు.

సిమ్రాన్ చేసిన 'డబ్బా రోల్స్' వ్యాఖ్యలు జ్యోతికను ఉద్దేశించే చేశారని కొందరు నెటిజన్లు కామెంట్లు చేయడం మొదలుపెట్టారు. అయితే ఈ వ్యాఖ్యలపై మరోసారి స్పందించిన సిమ్రాన్ నటి పేరును మాత్రం బయటపెట్టలేదు. సిమ్రాన్ స్పందిస్తూ, తన కోస్టార్ చేసిన కామెంట్స్ తనను ఎంతగానో బాధించాయని, ఆ బాధతోనే అవార్డుల కార్యక్రమంలో తనకు అనిపించింది చెప్పానని తెలిపారు. కెరీర్ ప్రారంభం నుంచే అప్పుడప్పుడు ఆంటీ రోల్స్ లో నటిస్తూ వచ్చానని, ఆ రోల్స్ చేయడం తనకూ ఇష్టమేనని, ఆ పాత్రల్లో నటించడంలో తప్పేముందని ప్రశ్నించారు. "నేను నా 25వ ఏటనే 'కన్నతిల్ ముతమిట్టాల్' సినిమాలో తల్లి పాత్ర చేశాను. అలాంటి పాత్రలు చేయడం నాకు చాలా ఆనందాన్నిచ్చింది. పనికిమాలిన పాత్రలు చేయకుండా, మనకు నమ్మకం ఉన్న పాత్రలు చేయాలి. ఏ పని చేసినా ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి" అని సిమ్రాన్ అన్నారు. అంతేకాకుండా, సినీ పరిశ్రమలో హీరోయిన్లు ఎప్పటికీ ఒకరికొకరు స్నేహితులు కాలేరని, తనకు ఎదురైన అనుభవంతో అది మరోసారి రుజువైందని ఆమె పేర్కొన్నారు. స్నేహితులు అనుకున్నవారు కూడా కొన్ని సందర్భాల్లో తమ వ్యాఖ్యలతో బాధపెడతారని తెలిపారు. అవార్డుల కార్యక్రమంలో తాను మాట్లాడిన తర్వాత ఆ నటి తనకు మళ్లీ ఫోన్ చేసిందని, అయితే అంతకుముందు ఉన్న బంధం ఇప్పుడు లేదని సిమ్రాన్ స్పష్టం చేశారు.

